18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శనివారం | 08 ఫిబ్రవరి 2025 | పేజీలు 12


# మల్లన్న సన్నిధిలో జెసి కుటుంబం...

## భ్రమరాంబిక అమ్మవారికి బంగారు తాబేలు, బంగారు పళ్లెం సమర్పణ

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

భక్తుల కొంగుబంగారమైన శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి, సోదరుడు మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి దంపతులు, జెసి పవన్ రెడ్డి దంపతులు తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. శ్రీశైలం భ్రమరాంబిక అమ్మవారికి బంగారు తాబేలు, బంగారు పళ్లెం మొక్కుబడిగా సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని.. తాడిపత్రి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని



ప్రార్థించారు. జెసి సోదరుల వెంట టిడిపి నాయకులు కార్యకర్తలు అనుచరులు ఉన్నారు.

# శ్రీకృష్ణదేవరాయల నిర్మితం..

03

రాయదుర్గం, మేజర్ న్యూస్ :

అనంతరం 18వ శతాబ్దంలో అక్కడ నీటి సౌకర్యాలు కరువైన సందర్భంలో ఓబుళదేవుని కొండ పక్కనే ఉన్న విప్ర మలై కొండలో ప్రవహిస్తున్న జీవనదీ ప్రాంతంలో ఆలయాన్ని నిర్మించారు. ఆ ఓబుళదేవుడే నేటి శ్రీనరసింహ స్వామి గా పేరొందినట్లు ప్రతీతి. ఆనాటి నుండి ఈ ఆలయం లో శ్రీనరసింహస్వామిని భక్తులు తమ పాలిట ఆరాధ్యదైవంగా ఆరాధిస్తున్నారు. పూర్తిగా అటవీ ప్రాంతంలో వున్నా, భక్తులు అశేషంగా తరలివచ్చి శ్రీస్వామిని దర్శించుకుంటున్నారు.

ఇక్కడి శ్రీస్వామి వారు శ్రీ లక్ష్మీ సమేతుడై, భక్తుల కోర్కెల తీర్చు కోనేటి రాయుడుగా నిత్య పూజలు అందుకుంటున్నాడు. ఇక్కడ శ్రీస్వామివారు "స్వయముద్భవ" మూర్తి గానూ, మూల విరాట్ గానూ దర్శనమిస్తున్నాడు. ఒకప్పుడు శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని 1992 సంవత్సరంలో రాయదుర్గం పట్టణా నికి చెందిన ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు రామమూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీని ఏర్పాటు చేసి, భక్తుల విరాళాలతో జీర్ణోద్దార పనులు చేపట్టి ఆలయం రూపురేఖలు మార్చేశారు.


మండల పరిధిలోని మల్లాపురం సమీపంలో రాయదుర్గం పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో కొలువైన శ్రీవిప్రమలై లక్ష్మీ నవనరసింహస్వామి ఆలయం 16వ శతాబ్దాంలో కృష్ణదేవరాయులు నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది. శ్రీకృష్ణదేవరాయులు విజయనగరం సామ్రాజ్యం రాజధాని హంపీ నుండి అనంతపురం జిల్లా పెనుగొండ సంస్థానానికి సందర్శ నార్థం వచ్చినప్పుడు అనంతపురం జిల్లాలో పలు వైష్ణోదేవాలయాలు నిర్మించారని, అనంతరం హంపి కి తిరుగు ప్రయాణ మైనప్పుడు మార్గ మధ్యలో ఓబుళదేవకొండపైన సేదతీరినపుడు ఓబుళదేవుని ఆలయాన్ని కూడా ఆయన నిర్మించి నట్లు చరిత్ర చెబుతోంది.



శ్రీ స్వామి వారి ఆలయ గాలి గోపురం



లక్ష్మీనరసింహస్వామి ఆలయ ముఖద్వారం



శ్రీ విప్రమలై లక్ష్మీ నరసింహస్వామి మూలవిరాట్

శ్రీరామూర్తిస్వామిజీ, ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు

- శ్రీవిశ్రమలై లక్ష్మీనవ నరసింహస్వామి ఆలయం
- 12వ తేదీన 29వ బ్రహ్మరథోత్సవం



# క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక పురోగతికి సంబంధించిన ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని నియోజకవర్గ ప్రత్యేక అధి కారులతో పిజిఆర్ఎస్, హౌసింగ్ లేఅవుట్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ, నియోజకవర్గం అభివృద్ధిపై ప్రణాళికలు, వివిధ పాఠశాలల విలీనం, ఆర్ఓఆర్, పలు అంశాలపై సమీ క్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషే క్ కుమార్, డిఆర్ఓ విజయ సారధి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధి కారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఉన్న వనరులను దృష్టిలో పెట్టుకుని, స్థానిక ప్రజాప్రతినిధులు సలహాలు తీసుకొని రాబోయే ఐదు సంవత్సరాలలో

మిగతా 2లో





# బరి తెగింపు

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సంతకం ఫోర్జరీ చేసిన నర్స్

- ఇలాంటివి మామూలేనని ఉన్నతాధికారుల అలసత్వం
- దౌర్భాగ్యంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం
- కనీస చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి దుర్భర పరిస్థితి
- వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేందుకు డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు
- కీలకంగా వ్యవహరించిన ఉన్నతాధికారిని

02

**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల కృష్ణం రెడ్డి పల గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి మృతదేహం మార్చురీలో పెట్టామని దుమారం రేపిన సంఘటనకు సంబంధించి కొత్త కొత్త విషయాలు బయటకి వస్తున్నాయి. ఇందులో భాగంగా అత్యవసర వైద్య విభాగానికి సంబంధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కు చెందిన సంతకాన్ని ఏకంగా ఓ నర్స్ ఫోర్జరీ చేసి నివేదికలను అందించిన వైనం ఆలస్యంగా బయటపడింది. ఈ వ్యవహారంలో అత్యంత కీలకంగా పకడ్బందీగా వ్యవహరించాల్సిన అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా మాట్లాడి వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఈ వ్యవహారం ఉంది.**

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్

### 'మేజర్ న్యూస్' వార్తా కథనం ప్రచురించినా అలసత్వం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగిన నిర్లక్ష్యాని కి సంబంధించి నేటి దినపత్రిక సూర్య అత్యంత విశ్వసనీయ సమాచారంతో కథనాన్ని ప్రచురిం చింది. దీనిపై స్పందించాల్సిన అధికారులు తమకు సిగ్గు లేదని ఏకంగా దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో సంబంధిత వారితో డబ్బులు తీసుకుని నిర్లక్ష్యంగా అలసత్వం వహించారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోకపో వడంతో ఇతర సిబ్బంది వారిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత నర్స్ నుంచి ఉన్నతాధికారిని పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుందని పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సంబంధిత సిబ్బంది వారి తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



## ఆర్డీవో కార్యాలయాన్ని

# గెస్ట్ హౌస్‌గా మార్చిన ఏవో

04

- విధులు ముగిసినా ఇంటికి వెళ్లకుండా ఇక్కడే మకాం
- ఇల్లు అద్దెకు తీసుకుంటే డబ్బులు ఖర్చవుతాయని అతి తెలివితేటలు
- వివరణ అడిగేందుకు వెళ్లిన మీడియాపై చిందులు తొక్కిన ఏవో
- ప్రభుత్వ కార్యాలయాల్లో విలేకరులకు ఏం పని, అక్రిడేషన్ ఉన్న వారు మాత్రమే విలేకరులు అంటూ ఆర్డీవో ఆవేశపు మాటలు
- గత ప్రభుత్వంలో ఎంతమంది విలేకరులకు అక్రిడేషన్ ఇచ్చారో ఆ అధికారులకు తెలియదా ?



## మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించడం సాంప్రదాయంగా భావించాలని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి తెలిపారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శనగర్ లోని డి ఎన్ టీ బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు నిర్మలమురళి అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలు, అమ్మాయిల పట్ల తాము గౌరవంగా మలుచుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి.. విద్యార్థులకు స్త్రీ యొక్క గొప్పతనం గురించి వివరించారు. ప్రకృతి అంతా స్త్రీ మయమేనని గుర్తు చేశారు. ఇంటి ముందు ఉన్న తులసి మొక్కను తులసమ్మ, గోవును గోమాత, భూమిని భూమాత అంటామని చెప్పారు. అలాగే వేప చెట్టును నల్లలమ్మ, పెద్దమ్మ గ్రామ దేవతలుగా పిలుచుకుంటామన్నారు. నీటిని గంగమ్మ తల్లి అంటామని, ఆకాశాన్ని ఆకాశవాణి అంటామన్నారు. హిందూ ధర్మం, సనాతన ధర్మం ప్రకారం స్త్రీలను పూజించడం మన ధర్మమని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్లు, చాక్లెట్లు, పేస్టు బ్రష్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ రవీంద్రనాథ్ ఠాగూర్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## శైలజానాథ్ చేరికతో సంబరాలు జరుపుకున్న వైసీపీ శ్రేణులు





**శింగనమల,మేజర్ న్యూస్** : శింగనమల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైసిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.మాజీ సీఎం వైయస్ జగన్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శింగనమల మండల కేంద్రంలో వైయస్సార్ పార్టీ శ్రేణులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంనకు మరియు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాణ సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను నిలదీస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శింగనమల మాజీ ఎంపీటీసీ పూల ప్రసాద్, నాగులగుడ్డం దాసరి వెంకట రమణ,ఆది, బోయ వెంకటప్ప, శ్రీనివాసులు, బెస్త ఓబులేసు, నాగరాజు, సంజీవులు, జయరామిరెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ రుణాల దరఖాస్తుకు ఈ నెల 12వరకు గడువు

### ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బిసి, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, బలిజ, ఈబీసీ సామాజిక వర్గాల వారు స్వయం ఉపాధి కింద రాయితీ రుణాల మంజూరుకు ప్రభుత్వం ఫిబ్రవరి 12వ తేదీ వరకు దరఖాస్తు గడువు పెంచినట్లు ఎంపీడీవో రవి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకం జీవనోపాదులకు బ్యాంకుల నుంచి రాయితీ రుణాల మంజూరుకు ఈ నెల 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బలిజ కులస్తులు కాపు కార్పొరేషన్ కింద దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని ఎంపీడీవో రవి ప్రసాద్ కోరారు.

# బరి తెగింపు

▸▸ మొదటి పేజీ తరువాయి

### వార్తా కథనాలు ప్రచురించిన గప్ చుప్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు వైద్యాన్ని అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బందిపై రోజు వాత కథనాలు ప్రచురిస్తున్న కనీస కనికరం లేని ఆసుపత్రి ఉన్నతాధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కథనాలకు స్పందన లేకుండా కేవలం తమ దౌర్భాగ్యం అని చెప్పుకుంటూ కాలాన్ని వెల్లబుచుతున్నారో. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి గురువారం వార్త కథనం ప్రచురించిన తర్వాత పరిశీలించేందుకు వెళ్లిన అధికారులు కంగు తిన్నారు. ఏకంగా 10:30 గంటలు అవుతున్న ఒక్కరంటే ఒక్క వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో వారు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇలాంటి జిల్లాలోనే ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉందంటే దీనితో ప్రభుత్వం పై పూర్తి వ్యతిరేకత వస్తున్న అధికారులలో మాత్రం కనీసం ఎలాంటి మార్పు రాకపోవడంతో రోగులు వారి సహాయకులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

### మురుగు నీటి ప్రవాహం మామూలే...

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అన్యాక మురగునీరు వస్తాయి గలీజ్ నీరు వస్తాయి. ఇలాంటి కథనాలకు స్పందించాల్సిన అవసరం లేదని మామూళ్ల మత్తులో తోగుతున్న ఉన్నతాధికారులు సంబంధిత శానిటేషన్ కాంట్రాక్టర్ తో మాట్లాడుకొని దౌర్భాగ్యంగా వ్యవహరిస్తున్నారు. మామూళ్ల మత్తులో తోగుతున్న అధికారుల వ్యవహారంపై తీవ్రమైన విమర్శలు వస్తున్న కనీసం పట్టించుకునే వారే కరువయ్యారు. వరుస కథనాలు ప్రచురిస్తుంటే తమకేమీ కాదులే అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకున్న అనేక అంశాలపై నేటి దినపత్రిక సూర్య కథనాలను ప్రచురిస్తుంది. వేచి చూడండి.

## క్షేత్రస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్జీవోలతో సమన్వయం చేసుకుని నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరించాలని, స్వర్ణాంధ్రఏ2047 ఇప్పటికే జిల్లా కార్యాచరణ ప్రణాళికను రూపొందించిన డేటాను బుక్ చేసి, నియోజకవర్గ విజన్ ప్రణాళికను రూపొందించడానికి పుస్తకం ఆధారంగా డేటాను సిద్ధం చేసుకోవాలన్నారు.మీ నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని,స్వర్ణాంధ్రఏ2047 పది సూత్రాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. వ్యవసాయం అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవారంగం తదితర రంగాలపై వచ్చే వారం పిపిటి తో రావాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ బృందంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ ఉంటారన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కొరకు వారానికి ఒకసారి సంబంధిత ప్రత్యేక అధికారులు సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు.ఉదయం ఏడు గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. శాసన సభ నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రతిరోజు లేవట్లను సందర్శించాలన్నారు. లేఔట్లలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఆర్డీవోలు, హౌసింగ్ డిఈవోలు, ఎమ్మార్వోలు, హౌసింగ్ ఇంజనీర్లు నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని తెలిపారు, ఆర్డీవోలు సంబంధిత గృహ నిర్మాణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించుకోవాలని ఆదేశించారు. అందరూ ఆర్డీవోలు తదుపరి సమావేశంలో అన్ని గృహ సమస్యలను జాబితాలో సమర్పించాలని, ఇంటి స్థలం డేటా కేటగిరీ వారీగా ప్రొఫార్మా డేటా సేకరించబడిందా లేదా అనేది షరతుల ఆధారంగా డేటాను తనిఖీ చేసి ధ్రువీకరించాలని, ఆ సమాచారం నియోజకవర్గాల వారీగా తదుపరి సమావేశానికి సమర్పించాలన్నారు. కనెక్షన్ లేని గ్రామాల రహదారుల బడ్జెట్ అంచనాలను సమర్పించాలని ,మండలాలు మరియు నియోజకవర్గాల వారీగా అనుసంధానం లేని గ్రామ రహదారుల సమాచారం మరియు ఆ సమాచార డేటాని గిరిజన సంక్షేమ అధికారికి అందజేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ అధికారి నిధులు కొరకు ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని ఆదేశించారు. పాఠశాల హేతు బద్ధీకరణ కోసం స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియజేయవలసిన బాధ్యత నియోజకవర్గ ప్రత్యేక అధికారులపై ఉందని తెలిపారు. పిజిఆర్ఎస్ వినతులను నాణ్యమైన వినతలుగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పోక్సో, బాల్య వివాహాలు , మానవ హక్కుల గురించి, నియోజకవర్గ స్థాయిలోనే మీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించుకోవాలని తెలిపారు.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

# యథేచ్ఛగా ధూమపానం

- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ఆసుపత్రి ప్రాంగణం సమీపంలో పొగాకు విక్రయాలు
- పరిరక్షించేవారు కరువయ్యారు
- ఆసుపత్రిలో నీచాతి నీచమైన వ్యవహారం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్** : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో యథేచ్ఛగా ధూమపానం వ్యవహారం కొనసాగుతోంది. కళ్ళు మూసుకొని అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరుతో ఆసుపత్రి ప్రాంగణంలోనే ధూమపానం మద్యపానం వ్యవహారం కొనసాగుతోంది. అధికారులలో చలనం లేక పట్టించుకునేవారు కరువవ్వడంతో ఇలాంటి వ్యవహారం నీచాతి నీచంగా కొనసాగుతోంది. ధూమపానం నిషేధానికి సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి పాఠశాలలకు ఆలయాలకు వంద మీటర్లకు పైబడి ధూమపానం వంటి సామాగ్రిని అమ్మేందుకు అనుమతులు లేవు. కానీ పర్యవేక్షించే అధికారులు కరువవడంతో ఇలాంటి వ్యవహారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే యదేచ్ఛగా కొనసాగుతోంది. ఇటీవల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మానసిక వైద్య రోగుల ఓపి కేంద్రం సమీపంలో మందు బాటిల్లో దర్శనం అందించగా ఆ వ్యవహారం మరువకముందే ప్రతిరోజు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని ఆయా అవార్డులలో యదేచ్ఛగా ధూమపానం వ్యవహారం కొనసాగుతోంది. అదేవిధంగా ఆసుపత్రికి సమీపంలోని షాపులలో యథేచ్ఛగా బీడీలు సిగరెట్లు వాటితో పాటు నిషేధిత వాటిని కూడా అమ్మకాలు చేస్తుండడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది.

### పర్యవేక్షించే అధికారులు ఎక్కడ ?

కేవలం తమ స్వార్థపు వ్యవహారం కోసం సామాన్య రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిత్యం పర్యవేక్షించే అధికారులు కనుసన్నలలో కూడా కనిపించకపోవడంతో ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే బీడీలు సిగరెట్లు ధూమపానంతో పాటుగా మద్యపానం సాగిస్తున్న అధికార యంత్రాంగంలో ఎలాంటి మార్పు రావడం లేదు. ఏకంగా ఆసుపత్రి ప్రాంగణంలోనే ఇలాంటి వ్యవహారం కొనసాగుతున్న వారు అత్యంత ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున డబ్బులు అందుతున్న నేపథ్యంలోనే ఇలాంటి దౌర్భాగ్యానికి వడిగడుతున్నారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలు ప్రచురిస్తున్న అధికారులలో మాత్రం కనీస మార్పు రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు తమ మార్పు చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## శ్రీ నెట్టికంటునికి రూ.8లక్షలు విలువ చేసే బంగారు నామం వితరణ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : గుంతకల్లు మండలం కసాపురం శ్రీ నెట్టికంటి స్వామి వారి సన్నిధిలో శుక్రవారం అనంతపురం టౌన్ వాస్తవ్యులు రజియా, ఎస్ భాషా దంపతుల వారు దాదాపు రూ.8లక్షలు (90 గ్రాములు) విలువ చేయు బంగారు నామమును దేవస్థాన ఉప ప్రధాన అర్చకులు కె



అనంతచార్యులు వారి ద్వారా శ్రీ స్వామి వారి రోజు వారి అలంకరణ నిమిత్తం దేవస్థానం అధికారులకు సమర్పించారు. గతంలో దాత శ్రీ స్వామి వారిని దర్శించి, తలచిన ప్రతికార్యము సంపూర్ణముగా నెరవేరినందుకు సమర్పించినట్లుగా తెలిపారు.

# పట్టణంలో వరుస దొంగతనాలు

**దుకాణాలు, దేవాలయాలే టార్గెట్ - బెంబేలెత్తుతున్న ప్రజలు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఈ మధ్యకాలంలో అడపా దడపా చోరీలు జరుగుతూనే ఉన్నాయి. గతంలో మండల పరిధిలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామాంజినేయులు కిరాణా షాపుకు సీసీ కెమెరాలు ఉన్నా, వాటికి గుడ్డ కప్పి, వెనుక భాగాన రేకులను కోసి చోరీకి పాల్పడ్డారు. అలాగే పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న బన్నీ మహంకాళీ అమ్మవారి ఆలయంలో నగలు చోరీ మరవక ముందే మరో చోరీ జరగడంతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గురువారం రాత్రి పట్టణంలోని బళ్లారి రోడ్డు లోని వెంకట్ కేఫ్ కు వెనుక భాగాన ఉన్న రేకులను కోసి చోరీకి పాల్పడినట్లు బాధితుడు వాపోతున్నాడు. ఈ చోరీలో రూ.5 వేల నగదు, రూ.3వేల విలువ చేసే సిగరెట్లు, ఇతర సామాగ్రి దొంగలించినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. అంతే కాకుండా టీ కేఫ్ కు సమీపంలోని గద్వాల ఎల్లమ్మ ఆలయంలో కూడా గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు అర్చకులు తెలిపారు. ఈ చోరీలో రూ.2వేల నగదును దొంగలించినట్లు ఆయన తెలిపారు. రెండు నెలల క్రితం అదే శాంతినగర్ లో ఉన్న ఓ బట్టల షాపు లో రూ.50వేల విలువ చేసే చీరలు, ఇతరత్రా బట్టలను పట్టపగలే కారులో వచ్చి దొంగలించారు. బళ్లారి రోడ్డు, వన్నూరుస్వామి కట్ట వద్ద ఓ బ్యూటీ పార్లర్ లో కూడా లక్షల విలువ చేసే సామాగ్రి చోరీకి గురైంది. అలాగే 8 నెలల క్రితం కూడా బళ్లారి రోడ్డు శాంతినగర్ లో ఉన్న ఓ రేకుల దుకాణంలో చోరీ జరిగింది. వెనుక భాగాన ఉన్న రేకులను కోసి చోరీకి పాల్పడ్డారు. ఇలా మరిపించి, మరిపించి పట్టణంలోని ఏదో ఒకచోట చోరీలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చోరీలకు పోలీసులు అడ్డుకట్ట వేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## ఓబుళాపురం మహాలక్ష్మి అమ్మ వారికి ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోనే ఓబుళాపురం సమీపం లో వెలసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శు క్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు కు ఉదయం నుంచి కుంకుమార్చన, గంగ పూజ, గోపూజ, ప్రత్యేక హోమాలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కు లు తీర్చుకున్నారు.

# శ్రీకృష్ణదేవరాయల నిర్మితం..

›› మొదటి పేజీ తరువాయి

అప్పటి నుండి ప్రతి ఏటా మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా 3 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈసందర్భంగా ధ్వజారోహణ, శ్రీస్వామివారి కళ్యాణోత్సవం, అదే రోజున పేద జంటలకు ఉచిత వివాహాలు, శ్రీస్వామి మాలాదీక్షాధారణ, బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తారు. ఈ 3 రోజులు పాటు భక్తులకు ఉచిత అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమాలే కాక ఆలయంలో ప్రతి ఏటా శ్రావణమాసం లో వచ్చే ప్రతి శనివారం శ్రీస్వామివారికి పల్లకి ఉత్సవాలు, నృసింహజయంతి ఉత్సవాలు, కార్తీక దీపోత్సవాలు నిర్వహిస్తారు.

**12న స్వామి వారి బ్రహ్మరథోత్సవం:**

మండలంలోని మల్లాపురం పరిధిలోని అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు 10వతేదీ నుండి ప్రారంభం అవుతున్నట్లు ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు శ్రీ రామ్మూర్తి స్వామీజీ తెలిపారు. 10వ తేదీ ఉదయం 6 గంటలకు ఆలయంలోని మూలవిరాట్ కు పంచామృతాభిషేకం గావించి, రక్షాబంధనం, అంకురార్పణ, కలశస్థాపనారాధన తో ధ్వజారోహణ గావిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం అగ్నిప్రతిష్ఠ, విశ్వక్సేన వాస్తుహోమాల అనంతరం శ్రీవారి నిశ్చయ తాంబూల స్వీకారం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 11వ తేదీ ఉదయం 6 గంటలకు స్వామివారి సుప్రభాత సేవ, నిత్యారాధన, మండల దీక్షాహోమం, దీక్షామాలాధారణ, మధ్యాహ్నం 11.15 నుండి 12.15 గంటల లోపు అభిజిత్ లగ్నమందు శ్రీ వారికళ్యాణోత్సవం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉచిత వివాహాలు నిర్వహిస్తామన్నారు. 12వ తేదీన ఉదయం 5 గంటలకు నిత్యకైంకర్యములు, రథాంగ హోమం, 9.15 గంటలకు మడుగుతేరు నిర్వహించనున్నట్లు తెలిపారు. 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అశేష భక్తజనుల గోవింద నామస్మరణ ధ్వనుల మధ్య 29వ బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నట్లు స్వామీజీ తెలిపారు.

## అక్రమంగా పెట్టిన కేసును కొట్టేసిన గుంతకల్లు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో గత కొన్ని రోజులుగా రక్తనిధి లేక ప్రజలు అటు అనంతపురంకో లేక బళ్లారికి వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి. అలా ఎందరో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. అయితే గత వైసిపి ప్రభుత్వం హయంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేము అధికారం లోకి వచ్చిన 100 రోజులలో గుంతకల్లు వంద పడకల ఆసుపత్రి లో ఏర్పాటు చేస్తామని వారి మ్యానిఫెస్టోలో పెట్టుకున్నారు వారి అధికారం చేపట్టాక దాని ఊసే గాలికి వదిలేశారు. అప్పుడు గుంతకల్లు పట్టణం లో ఉన్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు కొందరు స్వచ్ఛంద రక్త దాతలు కలిసి ఒక నెల పాటు దశల వారీగా ఉద్యమ కార్యాచరణ రూపొందించారు. అలా చేస్తున్న క్రమంలో అప్పటి వైసిపి ప్రభుత్వం జెఎసి నాయకుల మీద అక్రమ కేసు పెట్టించి ఉద్యమాన్ని నీరు కార్చే ప్రయత్నం చేశారు అయినా జెఎసి నాయకులు ప్రభుత్వం హామి ఇచ్చేవరకు విశ్రమించలేదు. బ్లడ్ బ్యాంక్ అయితే వచ్చింది కానీ నాయకుల మీద పెట్టిన కేసులు దాదాపు 4 సంవత్సాల తరువాత 56 వాయిదాల తరువాత ఇప్పుడు గుంతకల్లు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు కేసును కొట్టి వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మంజుల వెంకటేష్, మొండ్ల కేశవ, ఏపి చక్రపాణి, ఉసేన్ సెంథిల్ జిలాన్ హెన్రీపాల్ వాల్మీకి రవితేజ, రవీంద్ర, లింగేశ్వర్ పాల్గొన్నారు.

## రోడ్డు దాటాలంటే
# ముక్కు మూసుకోవాల్సిందే!

**మురికి నీరు దుర్వాసనతో, దోమలతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు**



కూడేరు, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం గోటు కూరు గ్రామపంచాయతీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామం నందు గత కొన్ని నెలలుగా డ్రైనేజీ కాలువల నుండి మురికి నీరు రోడ్డుపైన ప్రవహిస్తుందని, నీటి దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రోడ్డుపైన నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని అక్కడ నివాసం ఉంటున్న స్థానికులు శుక్రవారం తెలియజేశారు. ఈ మురికి నీరు విషయముపై పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినను వారు వాపోయారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని వారు కోరుతున్నారు.

## సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువు 12 వరకు పొడిగింపు

**- కూడేరు ఎంపిడివో కుల్లాయ్ స్వామి**



కూడేరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఓ బి ఎంఎంఎస్ లబ్ధిదారులు దరఖాస్తు గడువును ఈ నెల 12వ తేదీ బుధవారం వరకు పొడిగించడం జరిగిందని కూడేరు ఎంపీడీవో పీ కుళాయి స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా మరియు శ్రీ సత్య సాయి జిల్లాలోని ఎంపీడీవోలకు మునిసిపల్ కమిషనర్లకు ఓబి ఎం ఎంఎస్ సంబంధించి మండలము మున్సిపాలిటీ లబ్ధిదారుల్లో సబ్సిడీ రుణముల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 12వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ఈ విషయాన్ని మండలంలోని వివిధ బీసీ కులాలకు అదేవిధంగా బలిజ కులం వారికి తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ విషయము జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ ద్వారా ఆదేశాలు అందాయని ఆయన తెలిపారు. వివిధ బీసీ కులాలతో పాటు బలిజ కులం వారు కాపు కార్పొరేషన్ కింద దరఖాస్తు చేసుకోవాలని కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ఆయా కులాల యువతీ యువకులు గమనించి సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## సత్యసాయి కాలనీలో
# తీరని తాగునీటి కష్టాలు

**టిడిపి వైసిపి ఆధిపత్య పోరులో నలుగుతున్న కాలనీ వాసులు**

**చోద్యం చూస్తున్న గ్రామం పంచాయతీ కార్యదర్శి**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో సత్యసాయి కాలనీవాసులు గత కొన్ని రోజులుగా తాగునీరు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు కాలనీవాసులు వాపోతున్నారు. టిడిపి వైసిపి ల ఆధిపత్య పోరుతో కాలనీవాసులు నలుగుతూ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందాన వుంది, ప్రతిరోజు శ్రీ సత్యసాయి త్రాగునీరు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది అని కాలనీ మహిళలు పాలకులపై అటు అధికారులపై దుమ్మెత్తి పోస్తూ ఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన్ మిషన్ ద్వారా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రతి ఇంటికి కుళాయి వేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ, అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ ఆధిపత్య పోరుతో ఇంటింటికి కొళాయి పనులు ముందుకు సాగడం లేదు. దీనికి సంబంధిత అధికారులు అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నా తీరు కాలనీ వాసులు అగ్ర హ ఆవేశానికి లోన్ అవుతున్నారు. ప్రజల దాహార్తి తీర్చాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు నిద్రావస్థలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు, సంబంధిత అధికారులు మా కాలనీ వాసుల త్రాగునీరు కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

## రైతు అనుమతి లేకుండా
# చెక్ డ్యామ్ నిర్మాణం



కూడేరు, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా నిర్మిస్తున్న టువంటి చెక్ డ్యాములను ఏ గ్రామంలో అయినా కూడా రైతులకు నీటి వనరుల లభ్యత ,భూగర్భ జలాలను పెంచేందుకు వాటర్ షెడ్ గ్రామాలలో ఆయా గ్రామ రైతుల అనుమతితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి వాటర్ షెడ్ ద్వారా ఎలాంటి ఉపయోగాలు ఉంటాయి అనే వాటిపై పూర్తిగా ఆయా గ్రామ రైతుల తో చర్చించి చెక్ డ్యామ్ లను నిర్మించాల్సి ఉంటుంది. కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోనే ముద్దలాపురం గ్రామంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా నిర్మిస్తున్న చెక్ డ్యామ్ ను సర్వేనెంబర్ 296-7 లో రైతు పొలంలో రైతు అనుమతి లేకుండా నిర్మించడం జరుగుతోందని సంబంధిత అధికారి పిఓ కు సమాచారం ఇచ్చిన పి వో స్పందించకపోవడంతో చెక్ డ్యామ్ నిర్మాణాన్ని రైతు అనుమతి లేకుండా ఎలా నిర్మిస్తారని అని ప్రశ్నించినందుకు సర్వేనెంబర్ నీది కాదు అని రైతుపైనే చైర్మన్ ఎదురు ప్రశ్నల వర్షం కురిపించడంతో అర్థం కాని పరిస్థితిలో దీనిపై చెక్ డ్యామ్ కు సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని రైతులు వాపోయారు.

## 11 నుంచి అంగన్ వాడీ ఇంటర్వ్యూలు

**ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీ సుధా వరలక్ష్మి**

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అర్హులైన అభ్యర్థులకు ఆయా డివిజన్ కేంద్రాలలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వ హించడం జరుగుతుంది అని అర్హులైన అభ్యర్థులందరూ హాజరు కావాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ ,సాధికారత అధికారి సుధా వరలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ అంగనవాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగనవాడి కార్యకర్త, మినీ అంగన్వాడి కార్యకర్త, ఇంటర్వ్యూలుగా ఉన్న ఉద్యోగముల కొరకు నియామకపు నోటిఫికేషన్ విడుదల చేయడం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగినది.11 సిడిపి ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టులకు 309 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. వివిధ కారణాల వలన 116 దరఖాస్తులను తిరస్కరించడం జరిగినది.193 అభ్యర్థులకు ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆయా రెవెన్యూ డివిజనల్ ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని. మహిళా అభ్యర్థులందరూ ఇంటర్వ్యూలు హాజరుకావాలన్ననిఖాళీగా ఉన్న పోస్ట్ వివరములు10 అంగనవాడి కార్యకర్త 6 మినీ అంగన్వాడీ కార్యకర్త64 సహాయకులుపై ప్రకటనలో తెలిపారు.

## వైయస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన డాక్టర్ సాకే శైలజానాథ్



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి, ఏపీసీసీ మాజీ అధ్యక్షులు సాకే శైలజా నాథ్ వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యా లయంలో వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. శైలజా నాథ్‌తో పాటు ఏఐసీసీ మెంబర్, అనంతపురం డీసీసీ మాజీ అధ్యక్షుడు లు ప్రతాప్ రెడ్డి వైఎస్సా ర్‌సీపీలో చేరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అనంత వెంకట్రామిరెడ్డి, వేంపల్లి సతీష్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.విశ్వేశ్వర రెడ్డి, తలారి రంగయ్య, మేరుగ నాగార్జున, పలువురు వైసిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఈ ఆదివారమే సరిగమప గ్రాండ్ ఫైనల్




**అనంతపురం, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందిం చేందుకు సరిగమప గ్రాండ్ ఫైనల్ ను సాయంత్రం 6 గంటలకు ప్రసా రం చేయ నుంది. ఆరంభం నుంచి మనసును హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకుల ను అలరిస్తున్న జీ తెలుగు పాపులర్ షోగా సరిగ మప నిలుస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకా దరనతో కొనసాగుతున్న సరిగమప 16 చివరి అంకానికి చేరుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగచైతన్య, సాయి పల్లవి హాజరై అలరించనున్నట్లు తెలిపారు. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, ఎస్పీ శైలజ, పాటల రచయిత శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తారని ఈ గ్రాండ్ ఫైనల్ లో గెలిచిన కంటెస్టుకు పది లక్షల నగదు తో పాటు టైటిల్ సొంతం చేసుకోవడం జరుగుతుందని జీ తెలుగు బృందం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రేక్షకులు తప్పకుండా సరిగమప గ్రాండ్ ఫైనల్ ను వీక్షించి ఆశీర్వదించాలని కోరారు.

### అంగన్వాడీ కేంద్రాల పనితీరు మారకపోతే

# చర్యలు తప్పవు!

- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక
- ఐసిడిఎస్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం
- అంగన్వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపరచుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన
- కేంద్రాలు సమయానికి తెరవాలి, టీచర్లు ఉండాల్సిందే



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిడి వనజా అక్కమ్మ, సీడీపీఓలు లలిత, ధనలక్ష్మి, సూపర్వైజర్లు కొండమ్మ, విష్ణు వర్ధిని, విజయలక్ష్మి, లీలావతి, ఝాన్సి, జయశ్రీ లు పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఎన్ని అంగన్వాడీ భవనాలు ఉన్నాయి, అందులో ఎన్ని సొంత భవనాలు, ఎన్ని అద్దె భవనాలు, వాటికి ఎన్ని గ్రాంటులు వస్తున్నాయి, తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో తన దృష్టికి వచ్చిన కొన్ని ఫిర్యాదుల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రస్తావించారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఏ మాత్రం సరిగాలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాలు సమయానికి ఓపెన్ చేయడం లేదన్నారు. కేంద్రాల్లో టీచర్లు ఉండకుండా ఆ యాల మీద వదిలేసి వెళుతున్నారని.. ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. కొన్ని కేంద్రాల్లో అంగన్ ఆయాలకు పనులు అప్పచెప్పి టీచర్లు రావడం లేదన్నారు. కోడిగుడ్లు, చిక్కీలు ఇతర ఆహార పదార్థాలు నాణ్యత ఎక్కడా చూడటం లేదన్నారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలపై కొందరు దురుసు ప్రవర్తన కనిపిస్తోందని.. ఈ పద్ధతిలో కచ్చితంగా మార్పు రావాలన్నారు. ప్రభుత్వ అందించే సరుకులు సరైన మోతాదులో లబ్ధిదారులకు ఇవ్వాల్సిందేన్నారు. ఇక నుంచి వీటిలో మార్పు రాకపోతే చర్యలు కచ్చితంగా ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ప్రతినిత్యం అంగన్వాడీ కేంద్రాలను మీరు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు కచ్చితంగా ఉండాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా కొత్త భవనాలకు స్థల సేకరణ, నిర్మాణాలకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

## ఆర్డీవో కార్యాలయాన్ని గెస్ట్ హౌస్‌గా మార్చిన ఏవో

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్నో పనులు చేసి ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకుందాం కుటుంబ సభ్యులతో గడుపుదాం అని అనుకునే అధికారులను చూసి ఉంటాం. కానీ ఈయన దానికి పూర్తిగా విరుద్ధంగా ఉన్నాడు. ప్రభుత్వ కార్యాలయాన్ని తన గెస్ట్ హౌస్ గా మార్చుకొని ఇక్కడే ఉంటూ నన్ను ఎవరు ప్రశ్నిస్తారు అన్న ధీమాతో ఉంటున్నాడు.

### ఆ అధికారి కూర్చునే గదిలోనే మంచం ఏర్పాటు :

గుంతకల్లు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న ఏవో భూషణం ఎన్నికల అనంతరం ఇక్కడికి బదిలీపై వచ్చాడు. తన ఊరి నుంచి ఇక్కడికి దూరం అవుతుందని రావడానికి పోవడానికి చార్జీలు ఖర్చు అవుతుందని లేదంటే ఇక్కడే ఉండాలి అంటే ఇల్లు అద్దెకు తీసుకొని ఉండాలని దానికెందుకు డబ్బులు ఖర్చు పెట్టాలని అతి తెలివితో ఒక నిర్ణయం తీసుకున్నాడు. కొత్తగా వచ్చిన కొద్ది రోజులు ఈ కార్యాలయంలోనే తన లగేజీతో ఉంటూ ఇక్కడే నిద్రించేవాడు. ఈ విషయం తన పై అధికారులకు తెలిసిన ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇక తనను అడిగే వారు లేరని ఒక మంచాన్ని నేరుగా తన గదిలోనికి తీసుకొని పోయి అక్కడే ఏర్పాటు చేసుకున్నాడు. ఆ గదిలోనే ఉదయం విధుల నిర్వహిస్తాడు రాత్రి పడుకుంటాడు. దీనిని చూసిన కార్యాలయంలో కొందరు సిబ్బంది అవాక్కవుతున్నారు.




### వివరణ ఇవ్వకుండా ఆవేశంగా మాట్లాడటం న్యాయమా ? :

ఈ అధికారి తన సిబ్బంది ద్వారా రాత్రి అవగానే తన మంచాన్ని తన గదిలోకి పెట్టించుకోవడం ఉదయం అవగానే అది ఎవరికి కనిపించకుండా వేరే గదిలోకి మార్చడం చేస్తున్నాడు. ఈ విషయం మీడియాకు తెలియడంతో వీడియోలు తీసి వివరణ అడిగేందుకు వెళ్లిన మీడియాపై మీకు ఇక్కడ ఏం పని మీకు నేనే కనిపిస్తున్నానా వేరే పనులు లేవా మీకు అంటూ చిందులు తొక్కారు. అక్కడే ఉన్న తన పైఅధికారి ఆర్డీవోను వివరణ అడిగేందుకు వెళితే అక్రిడేషన్ ఉన్నవారు మాత్రమే విలేకరులు అంటూ, మమ్మల్ని ప్రశ్నించడానికి మీరెవరు అంటూ ఆవేశానికి గురయ్యారు. అయితే ఇదిలా ఉండగా విలేకరులకు గత ప్రభుత్వంలో కొందరికి మాత్రమే అక్రిడేషన్లు ఇచ్చారు. అది తెలిసిన కూడా ఆ అధికారులు మీడియా ని ప్రశ్నించడం ఎంత వరకు న్యాయమో వారికే తెలియాలి.

# కరకర సుధాకరా!



**అనంతపురం, మేజర్ న్యూస్:** జాతీయ పార్టీలో ఉండడంతో అప్పట్లో ఆయన్ను అడిగే వారు, ప్రశ్నించేవారు లేరు. ఆ జాతీయ పార్టీ ఏపీలో కూటమిలో విలీనం కావడంతో ఊహించని విధంగా ఆ నేతను ప్రశ్నించే వారు నిలదీసేం దుకు తయారయ్యారట. ఆ జాతీయ పార్టీనే అడ్డంగా ఎంత ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినా, ఆ టపాస్ లో జీరో పన్ను వ్యాపారం కొనసాగి స్తున్నా ఏ అధికారి కూడా అటువైపు చర్యలు తీసుకోలేని పరిస్థితి. అయితే కాలం ఒకేలా ఉండ దని అవినీతిని ప్రశ్నించే నిజాయితీ అదే పార్టీలో ఉత్పన్నమ వుతుందని కరకర సుధాకరా నువ్వు ఊహించలే దనుకుంటామ్. రూపాయి సరుకును పది రూపాయలకు విక్రయించి భారీగా సొమ్ము చేసుకుని అన్ని వర్గాల ప్రజల జేబు లకు చిల్లులు పెట్టావు. దీపావళి పండగ వచ్చిందంటే ప్రజలకు పండగేమో గాని నీకైతే నిజంగా పండగ. సేల్స్ టాక్స్, జీఎస్టీ, ఆదాయ పన్ను ఇలా ఎన్నో పన్నులకు పంగనామం పెట్టి నీ వు ఆర్జించిన సొమ్ము లెక్కలేనంత అని తెలిసింది.

- టపాస్‌పై జీరో బిజినెస్ ప్రశ్నించేందుకు అదే పార్టీలో సన్నద్ధం
- రూపాయి సరుకును పది రూపాయలకు విక్రయించి భారీగా సొమ్ము పోగు
- నిర్వహణలో ప్రభుత్వ నిబంధనకు నిలువునా పాతర
- ఫెడ్‌కాన్ సుధాకర్‌కు బిగుసుకుంటున్న అవినీతి ఉచ్చు

### ప్రభుత్వ నిబంధనలకు పాతర!!

ప్రభుత్వ నిబంధనలకు నిలువునా పాతరవేసి , టపా సుల వ్యాపార నిర్వహణ లోనూ పాటించాల్సిన కనీస నిబంధనలు కూడా పాటించకుండా అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజలను మోసం చేస్తున్నావని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా 'మేజర్ న్యూస్'కు సమాచారం అందింది. మీ వ్యాపార నిర్వహణ రెన్యువల్ లో కూడా చాలా తిరకాసులు ఉన్నాయని సమాచారం. ఇష్టాను సారం ధర నిర్ణయించి టపాసుల విక్రయాలు అనంత రూరల్ పరిధి లోని ఇస్కాన్ సమీపంలో ఫెడ్ కాన్ టపాసుల విక్రయ కేంద్రము, అది కూడా వంకకు అనుకొని ఏర్పాటు జరిగింది. ఇక్కడ నిత్యం ఎందరో జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఆ ప్రాంతానికి వెళ్లి టపాకులు కొనుగోలు చేస్తూ ఉంటారు. అసలు కథ అక్కడే మొదలవుతుంది ఆ టపాసు బాక్సుల పై ఉన్న రేటు చూస్తే ఎవరికైనా దిమ్మ తిరిగి బొమ్మ కనపడాల్సిందే. కాస్త డిస్కౌంట్ ఇచ్చి తగ్గించినట్లే చూపించి భారిగా దోపిడీ చేస్తున్నట్లు తెలిసింది. ఇదే విషయంపై సంబంధిత విజిలెన్స్, తూనికలు కొలతల అధికారులు కాసింత నిశిత పరిశీలన చేసిన ఎన్నో విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని పలువురు ప్రముఖులు, టపాస్ అభిమానులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కరకర సుధాకర్ కు సంబంధించి టపాస్ జీరో పన్ను వ్యాపారం పై మరింత తాజా సమాచారంతో మరో కథనంలో పాఠకులకు 'మేజర్ న్యూస్' వివరించే ప్రయత్నం చేస్తుంది.


సూర్య
28 Oct 2024 - Page 8
రెడ్డి బాంబు పేలింది!!
క్రాకర్స్ దందాను శాసిస్తున్న ఘనుడు..
క్రాకర్స్ షాపుల నిర్వాహకులకు చుక్కలు.. వారి జులుం ఎందుకో..?




## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించిన ఎస్పీ

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ శుక్రవారం పరిశీలించారు. సిపిసి క్యాంటీన్, రామాలయం, షాదీఖానా, ఈసర్వెలెన్స్ సెంటర్ , పిసిఆర్, డయల్ - 100 విభాగాలను సందర్శించారు. ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో మాట్లాడి కార్యక్రమాలు అమలవుతున్న తీరుపై ఆరా తీశారు. సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ తో పాటు ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు క్రాంతి కుమార్, దేవానంద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, తదితరులు వెళ్లారు.

## అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి పోస్టర్ల ఆవిష్కరణ



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అల్లూరి సీతరామరాజు శత వర్ధంతి రాష్ట్ర వ్యాప్త విద్యార్థుల జాతా గోడ పత్రికలను (వాల్ పోస్టర్ ) ను ఏఐడీఎస్ఓ కేంద్ర సమితి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది. గొప్ప రాజీలేని స్వాతంత్ర్య సమరయోధులు, మన్యం విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు శతవర్ధంతిని పురస్కరించుకొని సంవత్సరం పాటుగా ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా 22,23 ఫిబ్రవరి,2025 తారీకు లలో విశాఖపట్నం నగరం నుండి అల్లూరి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కాల్చి చంపిన కృష్ణదేవి పేట లోని అల్లూరి సమాధి వరకు రాష్ట్ర వ్యాప్త విద్యార్థుల జాతా ను నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కార్యదర్శి ఇ.మహేష్ తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్త విద్యార్థుల జాతా కు సంబంధించిన గోడ పత్రికను కేంద్ర సమితి అధ్యక్షులు సౌరవ్ ఘోష్, కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి శిబాషిష్ ప్రహారాజ్, కేంద్ర సమితి సహాయ కార్యదర్శి అజయ్ కామత్, రాష్ట్ర అధ్యక్షులు వి హరీష్ కుమార్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె శివ ప్రసాద్, బి. సురేష్, చరణ్ రాజ్, చరణ్ తేజ్ లు పాల్గొన్నారు.

## మలగూరులో వైభవంగా కొండలమ్మ విగ్రహ ప్రతిష్ట




హిందూపురం మేజర్ న్యూస్ : రూరల్ మండల పరిధిలోని మలగూరు లో గ్రామ దేవత కొండలమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. గ్రామ నడిబొడ్డున కొండలమ్మ పురాతన ఆలయాన్ని పునరుద్ధరించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. గత మూడు రోజులుగా ప్రముఖ వేద పండితుల చేత గణపతి పూజ, గంగ పూజ, కలశ స్థాపన తో ప్రారంభమై చివరి రోజు అయిన శుక్రవారం తెల్లవారుజాము నుండి యంత్ర స్థాపన, నవరత్న స్థాపన, శిలా విగ్రహ స్థాపన, దీక్షా హెూమం, ప్రతిష్టా హెూమం, బలి హరణం తదితర హెూమాల తో అమ్మవారి విగ్రహానికి పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం మహా మంగళ హారతి చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ బాలాజీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్.నాగరాజు, విష్ణు కుమార్, ఎస్.బాబు, మాజీ సర్పంచ్ బాబు రెడ్డి, మాజీ ఎంపిటిసి రామకృష్ణ, పి.శంకరప్ప, గోవింద రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు నరసింహప్ప, పి.వెంకటేష్ , తేజ మలగూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓను కలిసిన టిడిపి నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల నూతన ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ ఎంపీడీఓ కార్యాలయంలో శింగనమల మండల టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు గోరంట్ల మారుతి నాయుడు,టిడిపి మండల నాయకులు మాసూలు చంద్రమోహన్, ఉల్లికల్లు రంగారెడ్డి,చాకలి వెంకటేశు,మొండిపోగుల ఎర్రిస్వామి,మదిరేపల్లి రమణ, జడేజా, నన్నే, లోలూరు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం..

### - కంది కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



**రామగిరి మేజర్ న్యూస్:** రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండల కేంద్రంలో ఆమె కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్, వ్యవసాయ శాఖల అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తర్వాత ఎమ్మెల్యే సునీత రైతులతో మాట్లాడారు. ఎకరాకు ఎంత ఖర్చు చేశారు.. ఎంత దిగుబడి వచ్చింది.. నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలను ఆరా తీశారు. మార్కెట్ లో ఎంత ధర ఉందన్నది తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం పెట్టడం వలన ఎంత మేర రైతులకు ఉపయోగకరమన్న విషయాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కంది పంటకు మార్కెట్లో ధరలు పడిపోయిన సమయంలో.. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందన్నారు. మార్కెట్లో క్వింటాల్ కు కేవలం 6వేల రూపాయలు మాత్రమే దక్కుతోందని.. అందుకే ప్రభుత్వం రూ.7550 మద్దతు ధర ప్రకటించిందన్నారు. దీని వలన రైతులకు క్వింటాల్ మీద 1550రూపాయలు ఎక్కువగా వస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే చాలా కేంద్రాల్లో రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నట్టు వెల్లడించారు. కందిలో తేమ 12శాతం కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలన్నారు. రైతుల నుంచి పంట కొన్న తర్వాత నిర్ణీత గడువు కంటే తక్కువ టైంలోనే డబ్బు నేరుగా వారి ఖాతాల్లోకి జమ అవుతోందన్నారు. అధికారులు రైతులకు పూర్తిగా సహకరించాలన్నారు. రైతులు ఎక్కడా ఇబ్బంది పడుకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. దళారీలు చేతిలో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు , మండల కన్వీనర్ సుధాకర్ ,టీడీపీ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ ,తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, గుర్రం శ్రీనివాసులు, ఏపీ ముత్యాలు, జై చంద్ర నాయుడు, నసనకోట కట్టుబడి రామాంజనేయులు, విశ్వనాథ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ , వ్యవసాయ శాఖ అధికారులు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి విగ్రహ పున: ప్రతిష్ట



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పురాతన వీరభద్ర స్వామి దేవస్థానం, స్థానంలో నూతన దేవాలయాన్ని నిర్మించి గతంలో ఉన్న విగ్రహాన్నీ పున ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు వీరభద్ర స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. పుట్టపర్తి మండల పరిధిలోని నిడిమామిడి గ్రామ సమీపంలో వంగ పేరు నది ఒడ్డున గ్రామంలో నిడిమామిడి ఆస్థానం ఆధీనంలో నిర్మితమైన వీరభద్రేశ్వర స్వామి దేవాలయం పూర్తి శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని తొలగించి దాని స్థానంలో 50 లక్షల రూపాయల వ్యయంతో నూతన ఆలయాన్ని నిర్మించారు ఇందుకోసం ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి నిర్మాణాన్ని సంవత్సర కాలంలో పూర్తి చేశారు. ఆలయాన్ని తొలగించినప్పటి నుండి పురాతన వీరభద్ర స్వామి విగ్రహాన్ని ధాన్యంలో ఉంచారు. ఆ విగ్రహాన్ని ఆదివారం ప్రతిష్టించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం విగ్రహాన్ని స్వామి వస్తువులను గ్రామ ప్రదక్షణ కార్యక్రమం, మంగళ కలశములు, గణేశుని పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ధ్వజారోహణం కలశస్థాపన చండీయాగం, ప్రధాన కలశ స్థాపనలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం తెల్లవారు జామున 3 30 . నుండి 5 గంటల వరకు బ్రహ్మ ముహూర్తాన పీఠసంస్కరణ విగ్రహానికి ప్రాణ ప్రతిష్టాపన, రుద్రాభిషేకం ,తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తాదులు, గ్రామస్తులు, హాజరుకావాలని కోరారు.

## వెస్ట్ నరసాపురంలో తాగునీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని వెస్ట్ నరసాపురం పంచాయితీలోని వెస్ట్ నరసాపురం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు పంచాయతీ సర్పంచ్ గుజ్జల వెంకటరాముడు, పంచాయితీ కార్యదర్శి మహాలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ గుజ్జుల వెంకటరాముడు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న తగునీటి సమస్య పరిష్కారం కోసం నూతనంగా బోరు వేయించి, పైప్ లైన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం తన సొంత నిధులతో లక్ష రూపాయలు మేర ఖర్చు చేసి తాగునీటి సమస్య పరిష్కరించినట్లు తెలియజేశారు. వేసవి సమయంలో తాగునీటి సమస్య లేకుండా చేసిన పంచాయతీ సర్పంచ్ గుజ్జుల వెంకట రాముడు కి వెస్ట్ నరసాపురం గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## దత్తాత్రేయ ఆలయంలో నూతన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట



పామిడి. మేజర్ న్యూస్ : అణఘాత్రేయ దత్త పాదక క్షేత్రం దత్తాత్రేయ ఆలయం)లో నూతనముగా తయారు చేయించిన నవగ్రహా విగ్రహాల ప్రతిష్టాపన శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది ఇందులో మైసూర్ దత్త పీఠం పురోహితులు శంకర్ దత్తశర్మ బృందం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు కలశ స్థాపన, నవగ్రహ మూల మంత్ర,జపం హెూమాలు నిర్వహించబడ్డాయి. ఏ దేవాలయంలో లేని విధంగా నవగ్రహ విగ్రహాలకు వాహనాల తోపాటు వారి సతీమణులతో సహా ప్రతిష్టించడం జరిగింది. ఈకార్యక్రమంలో అశేషమైన భక్తాదులు పాల్గొని వారి వారి శక్తి మేరకు పూలు పండ్లు కొబ్బరికాయల తోపాటు తాంబూలం సమర్పించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు.

# గొలుసు దొంగ అరెస్ట్.. 44 గ్రాముల బంగారు స్వాధీనం

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** నల్లమాడ, ఓడిసి మండలాల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసినట్లు నల్లమడ సిఐ నరేందర్ రెడ్డి శుక్రవారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 44గ్రాముల బంగారం స్వాధీనం చేసుకుని ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేశామన్నారు. నిందితునిపై గతంలో 10చైన్ స్నాచింగ్ కేసులు ఉన్నట్లు తెలియజేశారు.





అన్నమయ్య జిల్లా కోటకొండ గ్రామానికి చెందిన ముద్దం చంద్రశేఖర్ అనే నిందితుడు ఆయన అనుచరుల ఆరుగురితో కలిసి అన్నమయ్య చిత్తూరు జిల్లాల్లో చైన్ స్నాచింగ్ కేసులలో మదనపల్లి సబ్ జైల్ నుంచి జనవరి 20వ తేదీన విడుదలైనట్లు తెలియజేశారు. ముద్దం చంద్రశేఖర్, హరికృష్ణ అనే మరో నిందితునితో కలిసి గత నెల 26వ తేదీన కర్ణాటక రాష్ట్రం చింతామణిలో ద్విచక్ర వాహనాన్ని దొంగలించి అదే రోజున నల్లమాడ మండలం డీ. చెర్లోపల్లిలో చైన్ స్నాచింగ్ కు పాల్పడినట్లు తెలిపారు. 27వ తేదీన కర్ణాటక రాష్ట్రం బాగేపల్లిలో చైన్ స్నాచింగ్ కు పాల్పడి అదే రోజున ఓబుల దేవర చెరువు రెయిన్ బో స్కూల్ వద్ద కిరాణా షాపులో ఓ మహిళ మెడలో నుంచి బంగారపు గొలుసు లాకెళ్లినట్లు తెలిపారు. వరుసగా జరిగిన ఈ చైన్ స్నాచింగ్ కేసులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిందితున్ని ఓబుల దేవర చెరువు మండలం మహమ్మదాబాద్ క్రాస్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. చైన్ స్నాచింగ్ కేసును చేదించడంలో కృషిచేసిన డీఎస్పీ విజయ్ కుమార్, నల్లమాడ సిఐ నరేందర్ రెడ్డి, సిసిఎస్ సిఐ శివాంజనేయులు,ఓబుల దేవర చెరువు ఎస్ఐ మల్లికార్జున రెడ్డిని ఎస్పి రత్న అభినందించారు.

# విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేలా చూడాలి

**-కదిరి సాంఘిక సంక్షేమ అధికారి రెడ్డి బాలాజీ**



**కదిరి, మేజర్ న్యూస్:** రాబోయే పదవ తరగతి పరీక్షలు 40 రోజులు మాత్రమే ఉన్నాయని, విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు బు కదిరి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి రెడ్డి బాలాజీ, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారి ప్రసాదులు సూచిం చారు. శుక్రవారం కదిరి డివిజన్ పరిధిలో గల సాంఘిక సంక్షేమ బాలుర బాలికల వసతి గృహాల్లోని పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ శిక్షణా తరగతులు పట్టణంలోని బాలికల ఉన్నత పరిషత్ పాఠశాలలో నిర్వహిం చారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులలో పరీక్షలు అంటే భయం పోగొట్టాలని, మార్కులు సాధించడానికి ఈ 40 రోజుల్లో వారికి తగు మెలకువలు నేర్పాలని సూచించారు. గత సంవత్సరం జిల్లాలో షెడ్యూల్ కులాల వసతి గృహాల్లో 91 శాతం ఉద్దీన్త సాధించారని, సంవత్సరం 112 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కాబోతున్నారని 100% ఉత్తీర్ణత లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా అదనపు పనిగంటలు కూడా వసతి గృహంలో ఉండాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో ఏడు మంది ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టుల్లో మెలకువలను విద్యార్థులకు తెలపడం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ లు చెన్న కృష్ణ, సుబ్బారెడ్డి, హాస్టల్ వార్డెన్లు రవీంద్రనాథ్ రెడ్డి, వేణుగోపాల్, ప్రసన్నకుమారి, ఫ మీద, కృష్ణా నాయక్, రామాంజనమ్మ, ఉపాధ్యాయులు సుధా, ఉషారాణి, ప్రసాద్ ,నిత్యానంద రెడ్డి, గీత, సృజన, నసీబ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# కవి సమ సమాజ నిర్మాత సంత్ రవిదాస్ జయంతి వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని రోడ్డు భవనాల శాఖా కార్యాలయంలోని బంగ్లా లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంత్ రవి దాస్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నగారా మరియు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై ఉమర్ ఫారూఖ్ మాట్లాడుతూ సామాజిక సామరస్యాన్ని ఆచరించిన మహనీయుడు సంత్ రవిదాస్ అని సమాజంలో కులం పేరుతో అసమానతలు, అంటరానితనం తీవ్రంగా వున్న కాలంలో జన్మించిన రవిదాస్ రాబోయే కాలానికి దిశా నిర్దేశం చేశారు. అలాంటి వారిలో రవిదాస్ ఒకరు. అందుకే ఆయన అనుమాయిలు ఆయన బంగారు విగ్రహాన్ని జలందర్ నుంచి కాశీ వరకూ మోసుకొచ్చారు. ఇప్పుడు ఆయన ప్రభావం పంజాబ్ నుంచి దేశమంతా విస్తరించింది. సంత్ రవిదాస్ భక్తి కవుల్లో ఒక ఆధ్యాత్మిక భావాన్నే కాకుండా సామాజిక భావాలనూ అభివృద్ధి చేశారు. బానిస భావాలను వ్యతిరేకించారు. మానసిక బానిసత్వాన్ని , కుల బానిసత్వాన్ని, శారీరక బానిసత్వాన్ని వ్యతిరేకించార నీ మనిషి స్వతంత్రుడై గౌరవమైన ఆలోచనలతో జీవించాలని, తలవంచి జీవించడాన్ని నిరాకరించాడనీ అన్నారు. ప్రతి మనిషిలోని చైతన్యాన్ని ఆయన ఉద్దీపింపచేశాడు. మానవతాపూర్ణంగా మనిషి ఉండాలని తన కవిత్వంతో, తన పాటతో చాటారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ కల్చర్ ఇంది వర్, సుబ్బరాయుడు, బహుజన సమాజ్ శ్రీరాములు, టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం షేక్ షబ్బీర్, ఎంఎస్ ఎఫ్ రవికుమార్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మూర్తి, హ్యూమనిజం అధ్యక్షుడు అజమతుల్లా ఖాన్, ఆసీఫ్, కుల వివక్ష పోరాట సమితి రమణ తదితరులు పాల్గొని గులాబీ పువ్వులతో ఆయన చిత్రపటానికి నివాళు లు అర్పించారు.

# మున్సిపల్ చైర్మన్‌ను ఘనంగా సత్కరించిన టిడిపి నాయకులు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ వారి నివాసంలో ముదిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున వచ్చి పూలమాలలతో దుశ్శాలువలతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిఇ రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రియతమ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో తోటి కౌన్సిలర్ల సహకారంతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ద్వారా తమను చైర్మన్ గా ఎన్నుకోవడం చాలా అదృష్టమైనదని, తమ గెలుపుకు సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముదిరెడ్డిపల్లి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పామిశెట్టి శేఖర్, పల్లా లక్ష్మి కుమార్, పురిడి మంజు, కేసీ



నాగరాజు, మంచాల మారుతి, డిజి హరి, డీజే ఆదినారాయణ, డి సీ రఘు, డిఎన్ నాగరాజు, నారాయణరెడ్డి, ఉప్పర చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి ఎంపీపీ బాధ్యతలు స్వీకరణ



**రామగిరి మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ గా శుక్రవారం నసనకోటకు చెందిన బోయ కరెన్న ను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎంపికైన కరెన్న ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చాంబర్లో శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అధికారులు, నాయకులు నూతన ఎంపీపీ కరెన్నకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రమాదాలు జరిగితే గాని స్పందించరా?



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రమాదాలు జరిగితే గాని అధికారులు స్పందించరా అని పాదచారులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రొద్దం మండల కేంద్రంలో వైయస్సార్ సర్కిల్ సమీపంలో ప్రధాన రహదారిలో రోడ్డుకు అడ్డంగా ఉన్న డ్రైనేజీ పై బండలు తొలగిపోయి నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. నిత్యం వాహనాలు వందల సంఖ్యలో వెళుతుంటాయి. ఎదురు ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు డ్రైనేజీ పై వెళ్లలేక వాహనాలు నిలిచిపోయి తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. కొందరు డ్రైవర్లు గమనించకపోవడంతో వాహనాలు దిగబడుతున్నాయి.డ్రైనేజీ మలుపులో ఉన్న కారణంగా ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పుతున్నారు. పాదచారులు, ప్రయాణికులే కాకుండా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వెళుతుంటారు. కాలుజారి కాలువలో పడే అవకాశం లేకపోలేదు అధికారులు స్పందించి డ్రైనేజీపై తొలగిన బండలను అమర్చాలని పాదచారులు, వాహనదారులు కోరుకుంటున్నారు. ఈ విషయంపై పంచాయతీ అధికారి గోవిందప్పకు వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గోరంట్ల ఎస్సైగా బాలాజీ నాయక్ నియామకం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాలాజీ నాయక్ నియమిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన గతంలో ఎఎస్సైగా విధులు నిర్వహించడం జరిగింది.

## హెచ్ఎం వాటర్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించిన హ్యాపీ స్టార్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** వాటర్ ట్రీట్మెంట్ ఇండస్ట్రీలో ప్రముఖ కంపెనీగా పేరొందిన హెచ్ఎం వాటర్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారిచే అత్యాధునిక టెక్నాలజీతో అనంతపురం వేణుగోపాల్ నగర్ లో వాటర్ ప్యూరిఫైడ్ సిస్టం బ్రాంచ్ ను బుల్లితెర హాస్య నటుడు, అబ్బా టీవీ అధినేత, హ్యాపీ స్టార్ డాక్టర్ ఎస్.హరిప్రసాద్ ప్రారంభించడం తమకెంతో ఆనందదాయకమని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పిడుగు శివప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో ఇటువంటి అత్యాధునిక టెక్నాలజీతో వాటర్ ప్యూరిఫైడ్ కంపెనీ రావడం అనేది అనంతపురం నగర వాసులు చేసుకున్న అదృష్టమని డాక్టర్ హరిప్రసాద్ అన్నారు. ఈ హెచ్ఎం కాంపోనెంట్స్ లో హై క్వాలిటీ ప్యూరిఫైడ్ సిస్టం తో పాటు జీరో కాస్ట్ మెయింటెనెన్స్ ఉంటుందని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరంలోని వాటర్ ప్లాంట్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్, రామ్మోహన్, జగన్, తిరుపతయ్య, లక్ష్మణ కుమార్ లతో పాటు బ్రాంచ్ ఇంచార్జ్ ఉట్టి ఎర్రిస్వామి, కెవి శ్రీనివాస్ , ఇతర వాటర్ ప్లాంట్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు వేణు రెడ్డి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** బెంగళూరు విమానాశ్రయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, మరియు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లను వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ఘన స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ



అగళి మేజర్ న్యూస్ :స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని జెడ్పిటిసి ఉమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ మెనూ ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు. ఈ ఆహారాన్ని ఎంతమంది విద్యార్థులకు వండారని ఏజెన్సీ వారిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సాంబార్ ను రుచి చూశారు. సాంబార్ లో కంది బేడలు తక్కువ వేశారని బాగా రుచికరంగా వండి పెట్టాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారికి భోజనం తగిన మోతాదులో అందుతుందా లేదా తాగునీటి సౌకర్యం ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మట్టిపై ఆహారాన్ని వండిన పాత్రలను ఉంచుకొని వడ్డిస్తుండడంతో జడ్పిటిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహారాన్ని వండే ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నేలపై బండలు వేసుకొని ఆహారాన్ని వండిన పాత్రలను పెట్టుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉమేష్, టిడిపి నాయకుడు కమ్మరి శివన్న, హెడ్మాస్టర్ వరదరాజులు, పి హెచ్ ఎన్ లక్ష్మీదేవి, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట సాగు, తెగుళ్ల నుండి రక్షణపై సూచనలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి వివిధ గ్రామాల్లో రైతులకు సూచనలు తెలియజేశారు. మండల పరిధిలోని పెడబల్లి, ఎదురుదొన, వెలిచల మల గ్రామాలలో కంది, వేరుశనగ పంటలలో క్లస్టర్ డిమాంస్ట్రేషన్స్ నిర్వహించి ఆయా పంటలలో వచ్చే చీడ పీడలు, ఎరువుల యాజమాన్యం, కలుపు, నీటి యాజ మాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మండలం లో వేరుశనగ 50-60 రోజుల పంట కాలం ఉన్నందున తిక్క ఆకు మచ్చ తెగులు, రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువ ఉండటం గమనించి రైతులకు అసిఫే ట్ 2 గ్రాములు లీటర్ నీటికి, హెక్సకోనోజోల్ నాలుగు శాతం ఒజైనెబ్ 68 శాతం కలిసి ఉండే మందును 2 గ్రాములు లీటర్ నీటికి చెప్పున కలిపి పిచికారి చేసుకోవాలి అని వివరించడం జరిగింది.అలాగే కంది పంట పూత దశలో ఉన్నందున వారు తెలిపారు. అలాగే ఈ పంట నమోదు 100 శాతం పూర్తి అయింది అని అలాగే రైతులు ఈకెవైసి సమీప రైతు సేవ కేంద్రం లో చేయించుకోవాలని వివరించడం జరిగింది. అలాగే సబ్సిడీ ద్వారా అందించే డ్రిప్, స్ప్రిక్లర్స్ పరికరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర రెడ్డి తో పాటు మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, గ్రామాల వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



అగళి మేజర్ న్యూస్: మండలం లోని మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూల్,హై స్కూల్,గుప్తా కాలేజీ, ప్రైవేట్ విద్యా సంస్థలు,అంగన్వాడీ కేంద్రాలకు నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు అన్ని స్కూళ్లకు శుక్రవారం పంపిణీ చేసినట్లు పి. హెచ్. ఎన్. లక్ష్మీదేవి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత పిల్లలకు దగ్గరుండి అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు ఒక మాత్రను వేయించా లని లక్ష్మీదేవి తెలిపారు. సోమవారం రోజు అనారోగ్యము లేదా గైరు హాజరైన పిల్లలకు తిరిగి మరుసటి రోజున తప్పనిసరిగా మాత్రను వేయించాలన్నారు. పిల్లల్లో నులిపురుగులు రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ లక్ష్మీదేవి, జడ్పిటిసి ఉమేష్, టిడిపి నాయకుడు కమ్మరి శివన్న, హెడ్మాస్టర్ వరదరాజులు, ఆశా వర్కర్లు లక్ష్మీ, మహాలక్ష్మి, గంగమ్మ, పుష్ప,గంగారెడ్డి, ఏఎన్ఎం శైలజ ఎం ఎల్ హెచ్ పి శిరీష అంగనవాడి టీచర్లు రంగమ్మ, నరసమ్మ, సావిత్రమ్మ, శోభ రాణి, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరగాలి



తాడిమర్రి .మేజర్ న్యూస్బీ మండలంలోని చిల్లవారిపల్లె శ్రీ కాటి కోటేశ్వర స్వామి క్షేత్రము ను జిల్లా ఎస్పీ రత్న శుక్రవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఈనెల జరిగే మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా భక్తులు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించుకోవాలని ఎలాంటి సమస్యలు లేకుండా శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదినం జరుపుకోవాలి అని అదేవిధంగా శివరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు భక్తుల సౌకర్యార్థం పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి హేమంత్ కుమార్, సిఐ శ్యామరావు, ఎస్సై కృష్ణవేణి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్** : మండలంలోని మండెం వారి పల్లి గ్రామం నందు ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరం జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వారి ఉచిత మందుల సరఫరా తో ఏర్పాటు చేశారు. జిల్లా కార్య నిర్వహణ అధికారి డాక్టర్ టీవీ సుధాకర్ , పశు వైద్యాధికారి బాల నాయక్ హాజరయ్యారు. 90 శాతం ఖచ్చితత్వం తో పేయి దూడల పుట్టుక ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయు పథకం ప్రాచుర్య నిమిత్తం, ఆ పథకానికి మంచి పశువుల ఎన్నికకు, రైతుల అవగాహన కొరకు, గ్రామంలో అన్ని పశువులను పరీక్షించుట కొరకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మొత్తం గా పేయిదూడలను పొందే ఈ లింగ నిర్ధారిత వీర్యం సూదులను ప్రభుత్వం వారు సరఫరా చేస్తున్నారని తెలిపారు. అందులో విదేశీ జాతులనే కాక స్వదేశీ జాతులైన గిర్, సాహివాల్, తార్పర్కార్ వంటి కావాల్సిన బ్రీడ్ లను ఎంపిక చేసుకొనే అవకాశం ఉండడం, పుట్టేది పేయిదూడ కనుక ఈనునప్పుడు ఆవుకు కష్టం లేకుండా ఈనడం, పుట్టే పేయిదూడ చూడి నిలిస్తే 20 శాతం అధిక పాలనిచే శక్తి కల ఉండడం అనునవి ప్రత్యేక లాభదాయకమైన అంశమని జిల్లా కార్య నిర్వహణాధికారి



అయిన డాక్టర్ టి.వి.సుధాకర్ తెలిపారు. అదే గ్రామములో, పశువులలో చూడి నిర్ధారణ,తిరిగి ఎదకు వస్తూ కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదకు రానివి లాంటి సుమారు 45 పశువులకు గర్భకోశ వ్యాధుల నిపుణుడు అయిన డాక్టర్ టి.వి. సుధాకర్ గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. నట్టల నివారణ మందులు 47 వాటికి తాపారు , సాధారణ కేసులు 21 చూసి వాటికి తగు వైద్యం సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగని అక్రమ ఇసుక రవాణా

**పరిగి మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా పెన్నా జయమంగళీ నది పరివాహక ప్రాంతాలలో పగటిపూట సహజ వనరులను దోచుకుంటున్నారు మండల అధికారులు పట్టుబడిన ట్రాక్టర్లకు జరిమానాలు విధిస్తున్న అయిన ఆగడం లేదు. ఇసుక అక్రమ రవాణా యదేచ్చగా సాగుతుంది రోజురోజుకు కొత్తవారు నిర్విరామంగా ఇసుక దోపిడీ పెద్ద ఎత్తున అక్రమంగా కొన్ని నెలల నుంచి 20 పువ్వులు 40 కాయలుగా సాగుతుంది రైతుల ఆవేదనను అర్థం చేసుకొనే అధికారులు కరువయ్యారు .పెన్నా జయమంగళీ నదుల నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా చేస్తుండటంతో భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని ఇలాంటి వారి మీద కేసులు నమోదు చేయరా అని ప్రజలు ఉదయం సాయంత్రం కాఫీ తాగే సమయంలో పలు టీ స్టాల్ దగ్గర మాట్లాడుకోటున్నారు ఏమి చేయలేకపోతున్నారే కూటమి ప్రభుత్వం, అధికారులు. ఒకసారి పెద్ద సారు కలెక్టర్ మన



పరిగి మండలం వైపు చూసి పట్టపగలే అతివేగంతో ట్రాక్టర్లు రోడ్లపై ప్రయాణిస్తుంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వీరి వెనకాల ఉండి కథను నడిపిస్తున్న వాళ్లపై కేసు నమోదు చేయాలని మండల వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారు.

## భక్తి శ్రద్ధలతో భిక్షాటన



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో శుక్రవారం మాఘ మాసం సందర్భంగా తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శివమాల దీక్షలో భాగంగా భక్తి శ్రద్ధలతో శివ స్వాములతో కలిసి భజనలు చేస్తూ, ఇంటి ఇంటికి తిరుగుతూ భిక్షాటన చేపట్టారు. భిక్షాటన చేయడం ధ్వారా జీవితాలలో కష్టాలు వీడి మంచి జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని సంకల్పించి శివ మాల వేశానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన మోటార్ సామగ్రి..
### లక్ష రూపాయలు నష్టం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వంకపల్లి గ్రామ రైతు నారాయణరెడ్డి పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో హెచ్డి పైపు క్యారెట్ చిలకలు తదితర సామాగ్రి అగ్నికి ఆహుతై లక్ష రూపాయలు నష్టం జరిగింది. సామాగ్రి కాలు తుండడంతో రైతు తండ్రి కృష్ణారెడ్డి వాటిని ఆర్పే క్రమంలో అతనికి గాయాల య్యాయి. కొంతమంది పై అనుమానం ఉందని వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు నారాయణరెడ్డి తెలిపారు.



## శైలజనాథ్ వైసీపీలో చేరికను స్వాగతిస్తున్నాం



గార్లదిన్నె మేజర్ న్యూస్ : తాడేపల్లి లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాసం లో మాజీ మంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజనాథ్. బండ్లపల్లి ప్రతాపరెడ్డి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.గార్లదిన్నె మండల కేంద్రంలోని , వైయస్సార్ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఓబిరెడ్డి మాట్లాడుతూ.... శైలజ నాథ్ వెంటే మేము నడుస్తామని అన్నారు. ఆయన చేపట్టే కార్యక్రమాలను చురుగ్గా పాల్గొని విజయవంతం చేస్తామని ఓబి రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో శైలజనాథ్ చేరికతో వైసీపీ మరింత బలపడుతుందని భావిస్తున్నాము, కార్యకర్తల్లో గాని అభిమానుల్లో గాని కేరింతలు కొడుతుందని ఆనందం వ్యక్తం చేయడం జరిగిందని వారు తెలిపారు. 2029 ఎన్నికల్లో వైసీపీ పార్టీని గెలిపించుకొని అధికారంలోకి తీసుకొని రావడానికి కృషి చేస్తామని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి , వనమాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మండల కన్వీనర్గా గౌడశలపల్లి రవీంద్రనాథ్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : హీరేహాళ్ మండల వైసీపీ కన్వీనర్ గా గౌడసలపల్లి కి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్ రెడ్డిని నియమించినట్లు వైసీపీ అధిష్టానం స్పష్టం చేసింది. ఈ మేరకు సూర్య తో రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయించిన మేరకు తన ఎంపిక కు సహకరించిన మండల నాయకులకు, కార్యకర్తల కు, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేలా ప్రణాళికలను రూపొందించాలి

## – జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురము మేజర్ న్యూస్: జిల్లాలో విపత్కర పరిస్తితులను ఎదుర్కొనేలా ప్రణాళికలను రూపొందించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు.అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఉదయం 2024-25సంవత్సరం జిల్లాలో మాక్ వ్యాయామాలు నిర్వహించడం పై,కరువు సంభవించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన అంశాల పైన ఎన్ డి.ఆర్.ఎఫ్ బృందం తో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, కరువు సంభవించినప్పుడు సంసిద్ధత ప్రణాళికలు, సమన్వయం మరియు ప్రతిస్పందన వ్యూహాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందన్నారు.రానున్న వేసవిపరిస్థితిలను అధిగమించేందుకు ముందస్తు ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలన్నారు. కరవు,తదితర విపత్కర పరిస్థితులపై జిల్లా యంత్రాగాన్ని సిద్ధం చేసేందుకు ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేసేందుకు వాకీటాకీలను కొనుగోలు చేస్తున్నామన్నారు. అవసరమైనప్పుడు డ్రోన్ల ద్వారా కూడా సేవలను అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ,కరువు తదితర విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా,డివిజన్,మండల స్థాయిలలో కంట్రోల్ రూములను ఏర్పాటుచేసి ఎప్పటి కప్పుడు తగు సూచనలు జారీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్డబ్ల్యూఎస్, ప్రజారోగ్యం, వైద్య ఆరోగ్యం, ఇరిగేషన్, ఫిషరీస్, డిఆర్ డిఎ, డ్వామా,అగ్నిమాపక, పోలీస్, భూగర్భ జల వనరుల శాఖల వారు చేపడుతున్న కరువు నివారణ చర్యలను ఎన్డీఆర్ ఎఫ్ బృందానికి వివరించారు.వేసవికాలంలో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు వ్యవసాయ , పశుసంవర్ధక , ఆర్డబ్ల్యూఎస్, మరియు మున్సిపల్ తదితర శాఖలు చేపట్టబోయే పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు.ఎన్డీఆర్



ఎఫ్సిఐ, గోపాలకృష్ణ మాట్లాడుతూ, కరవు ప్రతిస్పందన ప్రణాళికలలోని అంతరాలను గుర్తించడం మరియు భవిష్యత్ సంసిద్ధతను మెరుగుపరచడానికి జిల్లాలోని వివిధ శాఖల అధికారులకు సిఫారసు చేయాలని కోరారు.నిజమైన కరవు,ఎమర్జెన్సీ తలెత్తితే కమ్యూనిటీలు, ప్రభుత్వాలు ఏజెన్సీలు త్వరగా సమర్థవంతంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నాయని నిర్ధారించుకోవడానికి డ్రాట్ మాక్ఎక్సర్సైజ్ సమావేశాలను నిర్వహించి వారు చేపడుతున్న చర్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు.అనంతపురం జిల్లా నందు ముందుగానే లైన్ డిపార్ట్మెంట్స్ కరవు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రూపొందించడం పట్ల ఎన్డిఆర్ఎఫ్ తరఫున జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేశారు. పోలీసు శాఖలో ఎన్ డి ఆర్ ఎఫ్ లో 30 మంది శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని,ఆ శాఖలో అదనంగా సిబ్బందికి శిక్షణ అవసరమైతే అందించేందుకు ఎన్డిఆర్ ఎఫ్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డి ఆర్ డి ఏ పి డి ఈశ్వరయ్య, హెచ్.ఎల్.సి ఎస్ ఈ రాజశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఏపీ ఎస్పీడీసీఎల్ ఏ డి ఈ రామకృష్ణ, పశుసంవర్ధక, ఫిషరీస్, ఆర్డబ్ల్యూఎస్, ప్రజా ఆరోగ్య, ఎన్ డి ఆర్ ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## 10న మడకశిరలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం..

### – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఈనెల 10వ తేదీ సోమవారం మడకశిర లోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మడకశిరలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, ఆర్డీవో ల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని పై ప్రకటనలో తెలిపారు.

## మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ పూర్తి బాధ్యతల స్వీకరణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ ఛాంబర్ లోకి చైర్పర్సన్గా డిఈ రమేష్ కుమార్ శుక్రవారం శుభ ముహూర్తాన పూర్తీ భాద్యతలు స్వీకరించి మునిసిపల్ ఛాంబర్ లో ఫైళ్ల పైన తొలి సంతకం చేశారు. అదే విధంగా అధికారకంగా కార్యాలయ సెక్షన్ హెడ్స్ తో సమావేశం నిర్వహించి మునిసిపాలిటీ అభివృద్ధికీ ఉద్యోగులు - సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని కోరారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం శుభ ముహూర్తంలో మున్సిపల్ చైర్మన్ సీటును అదిరోహించిన డిఇ రమేష్ కుమార్ చైర్మన్ చాంబర్లో తమ పదవిని అధిరోహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, టీడీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి పూలమాలలతో దృశ్యాలువలతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్తానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో తోటి కౌన్సిలర్ల సహకారంతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ద్వారా తమను చైర్మన్ గా ఎన్నుకోవడం చాలా అదృష్టమని అన్నారు. తమ గెలుపుకు సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సంగం శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు వున్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ



**అనంతపురము మేజర్ న్యూస్:** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి 286వ జయంతి మహోత్సవముల గోడపత్రికలను అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాలను జయప్రదంగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఆహ్వాన పత్రిక కూడా జిల్లా కలెక్టర్ కి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కలెక్టర్ వారికి జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులైన అస్వర్త నాయక్, జనరల్ సెక్రెటరీ ఎస్సి. బాలా నాయక్, కోశాధికారి బానోత్ చక్రే నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బాలాజీ నాయక్, ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రంగా నాయక్, పూజారి రంగలాల్ నాయక్, ఎం.శివశంకర్ నాయక్ సభ్యులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి సవితమ్మకు వినతిపత్రం

శింగనమల,మేజర్ న్యూస్ :విజయవాడలోని బిసి సంక్షేమ భవన్లో ఏర్పాటు చేసిన బిసి కులాల కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ ల అవగాహన సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు నాయి బ్రాహ్మణ సమస్యలపై వినతి పత్రం అందజేసినట్లు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం డైరెక్టర్ ఎం ఆదినారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లు పి.విజయ్ కుమార్, కొలవలి వేణుగోపాల్ కడియాల కొండన్న, మద్దిరాల గంగాధర్, నాగరాజు, లంక రత్నారావు, నీడమ నూరు రమేష్, మున్నంగి శేషగిర రావు, రమేష్, నూక రాజు పాల్గొన్నారు.





## ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత

### – ఎస్.పి రత్న

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** సమస్యల పరిష్కారం, ఆస్తి, ప్రాణ రక్షణ, వంటి వాటి కొరకు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించే ఫిర్యాదుదారుల పట్ల స్నేహ పూరిత, సేవాభావంతో పోలీసులు మెలగాలి, బాధితులు తమ సమస్యలు తీరుతాయని భావన కలిగించేలా పోలీసులు విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్పీ రత్న తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణ సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ రత్న ఆకస్మిక తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను, ఫిర్యాదులను, వాటి ప్రగతిని, సిబ్బంది వివరాలు బాధితులకు అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి గ్రామాలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యాక్షన్ నిర్మూలన తోపాటు అన్ని వర్గాల వారు ఐకమత్యంతో శాంతి యుత సహజీవనం సాగించడానికి ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక స్టేషన్లో సిబ్బంది కొరత, క్వార్టర్స్ విషయాన్ని విలేకరులు ఎస్పీ దృష్టికి తీగ వీటిపై ప్రత్యేక నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ హేమంత్ కుమార్, సీఐలు శివ రాముడు, శ్యామారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాధాకృష్ణ ఆశ్రమ భూమిపూజ



రోళ్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బంద్రేపల్లి గేట్ వద్ద శుక్రవారం రాధాకృష్ణ ఆశ్రమ భూమి పూజ కార్యక్ర మం స్థానిక ప్రజలు నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. అనంతరం ఆశ్రమ నిర్మాణం లో భాగంగా ఆయన భూమికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీని వాస్ మూర్తి,మండల కన్వీనర్లు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ నూతన కమీషనర్ బాధ్యతలు స్వీకరించిన బాలస్వామిని గురువారం ఆయన చాంబర్లో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు, కార్మికులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చారు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ నగరపాలక సంస్థ అభివృద్ధికి, నగరంలో పారిశుధ్య మెరుగుకు నూతన కమిషనర్ ఆధ్వర్యంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్లు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామని, వర్కర్ల సమస్యల పరిష్కారానికి కూడా కమిషనర్ తర్వాత చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సి తిరుపాలు, జిల్లా అధ్యక్షులు ఎం అజయ్ బాబు, జిల్లా ట్రెజరర్ ఓబులేసు, కార్యదర్శి ఎస్ వెంకటేశులు,సహాయ కార్యదర్శి పి జోసెఫ్,ఎస్ రాజమ్మ ,మేరీ,జ్యోత్స్న,జ్యోతి,సరళమ్మ, కాటేశ్వరమ్మ,పెద్దక్క పాల్గొన్నారు.

## ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు - యూటీఫ్



మడకశిర, మేజర్ న్యూస్ ::స్థానిక పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం యూటీఎఫ్ అధ్యక్షులు మాలింగప్ప, మూడ్లగిరియప్ప, ఆధ్వర్యంలో రమాబాయి జయంతి వేడుకలు నిర్వహించారు..తొలుతగా వారు రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా జిల్లా యూటీఫ్ అ ధ్యక్షులు కే. భూతన్న మాట్లాడుతూ,, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమబాయి అన్నారు. తన జాతి జనుల భవిష్యత్ బాగుండాలని అకాంక్షించిన గొప్ప వ్యక్తి రమబాయి అన్నారు. తన భర్త అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ, తన జాతి జనుల అభివృద్ధి కై అహర్నిశలు అంబేద్కర్ కు సహకరించిన గొప్ప త్యాగ మూర్తి రమా బాయి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, నరసింహమూర్తి, మహంతేష్, కదరన్న, దేవరాజు, నంజప్ప, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు గడువు పొడిగింపు

కదిరి, మేజర్ న్యూస్ : బిసి, ఈబీసీ, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య బ్రాహ్మణ, కాపు తదితర కులాల వారికి స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడా నికి ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తు గ డుగు ప్రభుత్వం పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకొని రుణాల కోసం దరఖాస్తు చేసుకోవా లని కోరారు.

## రుణాల దరఖాస్తుకు గడువు పొడిగింపు : ఎంపీడీవో

తనకల్లు, మేజర్ న్యూస్ : బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఈ నెల 12వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ఎంపీడీవో పూల రెడ్డప్ప తెలిపారు. మండలంలోని బీసీ కులాల వారు దరఖాస్తు చేసుకోవచ్చుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అక్కినేని నాగచైతన్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య నటించిన తండేల్ చిత్రం విడుదల సందర్భంగా 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ హిందూపురం విష్ణు థియేటర్ దగ్గర జరిగింది. ఈ సందర్భంగా అక్కినేని కుటుంబ అభిమానులు మాట్లాడుతూ యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య తండేల్ చిత్రం ఘన విజయం సాధిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అక్కినేని ఫ్యామిలీ అభిమానులు చంద్రశేఖర్ మరియు కాలువ రఘు, సురేష్ కుమార్, దేవదానం, రాజు, తేజ, శీనప్ప తదితరులు పాల్గొన్నారు.



## నా భూమిని దౌర్జన్యంగా విక్రయించే ప్రయత్నం చేస్తున్నారు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** గాండ్లపెంట గ్రామ పొలంలో మా హక్కు అనుభవం గల సర్వే నంబర్లు 1267 లో 7.55 ఎకరాలు, 898 సర్వే నంబర్లు 4.01 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి గాండ్లపెంటకు చెందిన డి ఎల్ నరసింహ రావు, పవన్, ప్రవీణ్ కుమార్ లు దౌర్జన్యంగా నా సొంత భూమిని పి.అంజన్ రెడ్డి అనే వ్యక్తికి విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారని బుక్కపట్నం కు చెందిన శ్రీధర్ ఆరోపించారు. శుక్రవారం బుక్కపట్నం కి చెందిన శ్రీధర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నరసింహారావు, పవన్, ప్రవీణ్ పాటు మరికొంత మంది కలిసి నా మీద గతంలో దాడి చేశారని, ప్రాణ భయంతో నేను కదిరి వైపుకు రావడం తగ్గించానని తెలిపారు. నరసింహారావు, అతని మనుషులు అక్రమంగా దౌర్జన్యంగా నా భూమి లోకి ప్రవేశించి భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తుంటే నేను అడ్డు కోవడంతో నాపై నిందలు మోపినట్లు తెలిపారు. పైన పేర్కొన్న సర్వే నెంబర్లు భూమిలో డిఎల్ నరసింహారావు, కుమారులకు ఎలాంటి హక్కులు , అనుభవం లేదని పేర్కొన్నారు.



ఇందులో రాజకీయ నాయకుల ప్రమేయం లేదని, ఇవన్నీ వారి కల్పిత, కట్టు కథనాలని ఆరోపించారు. ఆయా సర్వే నెంబర్లో గల భూములపై తనకు పెర్మనెంట్ ఇంజక్షన్ ఆర్డర్ ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారులపై ఇష్టం వచ్చినట్లు చెప్పడం వారికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. వారి కుటుంబ సభ్యులకి దౌర్జన్యాలు చేయడం, దొంగ అగ్రిమెంట్లు, దొంగ వీలునామాలు సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలను, అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, డీఎల్ నరసింహారావు కుటుంబానికి ఏమైనా హక్కులుంటే బహిర్గతం చేయాలని లేని పక్షంలో వారి కుటుంబం పై అధికారులు చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

కూడేరు, మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని కూడేరు తెలుగుదేశం పార్టీ జిల్లా మండల నాయకులు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయము నందు కూడేరు గ్రామనికి చెందిన అచ్చుక్కగారి సంగమేష్ కూతురు, పెళ్లి కుమార్తె నందిని వివాహమునకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారుపు శ్రీధర్ చౌదరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు కూడేరు మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మండల కన్వీనర్ చోళసముద్రం మురళి, టీడీపీ మండల నాయకులు పుట్టానరేష్,



కూడేరు టీడీపీ నాయకులు నారాయణ స్వామి, ముని, దాసరి రమేష్, రాముడు తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## జాతీయ నులి పురుగుల నివారణ గోడ పత్రికల ఆవిష్కరణ

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నులిపురుగుల మూలంగా పిల్లలు అనేక రుగ్మతుల బారిన పడి వీటి వల్ల శారీరక, మానసిక ఎదుగుదల క్షీణిస్తుందని ఉరవకొండ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినిత తెలిపారు . పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఈ నెల 10వ తేదీ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ వినిత మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి సంబంధిత గోడ పత్రికలు, ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేస్తారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు బడులు, కళాశాలలు, అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ తప్పక హాజరై మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఆరోజు గైర్హాజరైన పిల్లలు ఫిబ్రవరి 17వ తేదీ మాప్ అప్ రౌండ్ వేస్తారని అప్పుడు వేయించుకోవాలని సూచించారు. ఒక ఏడాది నుంచి 18 ఏళ్ల వయసున్న పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు వేయాలని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వారానికి ఒకసారి గోర్లు కత్తిరించుకోవాలని, చేతుల శుభ్రత పాటించాలని చెప్పారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ముకుందర్, మోతిలాల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## పురస్కార గ్రహీతకు ఆత్మీయ సన్మానం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : చేస్తున్న పని ని మరింత శ్రద్ధ గా చేస్తే మంచి పేరు సాధించగలరని కాబట్టి చేసే పనిని త్రికరణ శుద్ధి గా చేయాలని కొటంక గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయని మణిమాల అన్నారు. ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొందిన మర్తాడు కాంప్లెక్స్ సియంఆర్టి సంధ్యారాణి ని సన్మానించారు. కార్యక్రమం మర్తాడు ప్రాథమిక పాఠశాల లో జరిగింది. కార్యక్రమంలో మర్తాడు పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, లక్ష్మీ నరసు, రామకృష్ణ ఉపాధ్యాయులు వెంకటరమణ, వసుంధర, ఆదినరసమ్మ, సురేష్, షంషేర్ బాబా గ్రామప్రజలు, పాఠశాల ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్టార్టర్ దొంగతనంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామానికి చెందిన రైతులు దొడ్డయ్య, నరసింహప్ప, తమ పొలాల్లో బోరుబావికి అమర్చిన 2 స్టార్టర్లు,50 మీటరు కేబల్ వైర్ ను గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు అపహరించుకు వెళ్లారని శుక్రవారం అగళి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాంంంపు రూ.29 000 రూపాయల విలువగల స్టార్టర్, కేబుల్ ను దొంగిలించారని,వాటిని అప్పులు చేసి తెచ్చుకొని అ మర్చుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ అధికారులు దొంగలను పట్టుకుని రికవరీ చేయించి మాకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. వ్యవసాయ మోటర్లు పంప్ సెట్లు,స్టార్టర్లు రాత్రిపూట దొంగలు కత్తిరించుకొని తీసుకెళుతున్నారని వీటిపై గట్టి నిగా ఉంచి దొంగలను పట్టుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## కూటమి అరాచకాలను చూడలేకనే వైసీపీలో చేరా..!

### - వైసీపీలోకి చేరిన సాకే శైలజానాథ్

### - వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో తాడేపల్లి లోని కార్యాలయంలో ఏపీ సి సి మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. శైలజానాథ్ మాట్లాడుతూ...వై యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను నిలదీయడానికి , ప్రజల పక్షాన నిలవడానికి వైసీపీ లోకి చేరుతున్ననీ తెలిపారు. రాష్ట్ర ప్రజలకు రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల తరఫున కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాలను ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా ఉంటా.. పార్టీ బలోపేతానికి తన వంతు చేస్తా. మాజీమంత్రి శైలు వైస్సార్సీపీ చేరికను వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆయన వెంట వచ్చిన కాంగ్రెస్ నాయకులను వైఎస్ఆర్సిపి పార్టీలో చేరికలు చేశారు.

## శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయండి

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఈ నెల 13,14,15 మూడు రోజులపాటు రాష్ట్రంలో ఉండే బంజారా నాయకులు సేవాగాడ్ లో జరిగే బంజారాల ఆరాధ్య దేవుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు, సాంస్కృ తి, ఆటల పాటలతో జరుగుతుందనీ బంజారాలను పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు రాంప్రసాద్ నాయక్ తెలిపారు. శ్రీ సేవా లాల్ మహారాజ్ ఆశయాలు సాధనకై ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలని బంజారాల చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకొని ఈ సమాజానికి తెలియపరచాలని, నిజాయితీగా మారు పేరు శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆయన జయంతికి రాష్ట్రంలో అధిక సంఖ్యలో తరలి రావాలని బంజారా శ్రీ సేవాలాల్ మహారాజ్ కాపాడు కోవాలని కోరారు.

### వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చాలన్నదే

# ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం

- వ్యవసాయాన్ని ఉపాధి హామీ కి అనుసంధానం చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చా - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేయండి - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంకల్పమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తిదారుల సమైక్య ఆధ్వర్యంలో నూతనం గా రూ. 15 లక్షల తో నిర్మించిన వ్యవసాయ గోదామును శుక్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ పంటల సాగులో దేశానికి , రాష్ట్రానికి ఎక్కువగా ఆదాయం వీటి నుంచే లభిస్తుందని పేర్కొ న్నారు. నల్లమాడ మండలంలో ఏర్పాటైన వ్యవసాయ ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సమాఖ్య ఆధ్వర్యంలో స్థాపించిన ఈ సమైక్య అతి తక్కువ కాలంలోనే సుమారు 7 కోట్ల మార్కెటింగ్ చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ సమైక్య ద్వారా సుమారు రూ.16 లక్షల లాభాలు సాధించిందంటే వారు వ్యవసాయ విధానం లో నూతన సాంకేతిక విధానాలతో సాధించిన విజయాలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ సంఘాల ద్వారా రైతులకు మరింత తక్కువతో డ్రిప్పు, స్ప్రింకర్లు, విత్తనాలు, ఎరువులు అందించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతాంగం పై ప్రత్యేక దృష్టి సాధించారని గుర్తు చేశారు . రైతే దేశానికి రాజు అని సమాజంలో రైతుకు మంచి గౌరవం పెంచాలనే ఉద్దేశ్యంతో వచ్చే ఏప్రిల్ మాసం నుంచి రూ.20 వేలు రైతులకు పంట పెట్టుబడి సాయం కింద అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మైలేశంకర్, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సూర్య నారాయణ, టిడిపి సీనియర్ నాయకులు దొన్నికోట కేశవరెడ్డి, రమణ ,టెంట్ కేశవ రెడ్డి, మైలే రామచంద్ర, బుట్టి నాగభూషణం నాయుడు,అబ్బాస్ ఖాన్, ప్రసాద్ రెడ్డి, సలాం ఖాన్,టీడీపీ కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనంతపురంలో క్లైమేట్ కేర్ ఛాంపియన్స్ ప్రోగ్రామ్ ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ విజయవంతం



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఆనంతపురం, భారతదేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్, స్వస్తి మరియు గ్లోబల్ కన్సార్షియం ఆన్ క్లైమేట్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా ఆనంతపురం జిల్లాలో క్లైమేట్ కేర్ ఛాంపియన్స్ ప్రోగ్రామ్ను విజయ వంతంగా అమలు చేసింది. ఈ కార్యక్రమం ముందంజలో ఉన్న ఆరోగ్య కార్యకర్తలకు తీవ్ర వేడి ప్రభావాలను ఎదుర్కొనే నైపుణ్యాలను అందించడంపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలో, ఫిబ్రవరి 3-4, 2025 , ఫిబ్రవరి 6-7, 2025 తేదీల్లో 80 మంది మిడ్-లెవల్ హెల్త్ ప్రొవైడర్లు , ఆక్సిలరీ నర్స్ మిడ్‌వైవ్స్ కోసం రెండు విడతల్లో ట్రైని గ్ ఆఫ్ ట్రైనర్స్ వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ శిక్షణ విజయ వంతంగా పూర్తయిన తర్వాత, ఈ ఆరోగ్య కార్యకర్తలు , కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు అందులో ముఖ్యంగా ఆశా కార్యకర్తలు మరియు అదనపు కోసం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. దీని ద్వారా, తీవ్ర వేడి సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యం గ్రామీణ స్థాయిలో బలపడింది. అసిస్టెంట్ కలెక్టర్ బి. వినుత్న, క్లైమేట్-చేంజ్ అండ్ కమ్యూనిటీ ప్రిపేర్డ్నెస్ ) వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు సమాజం లో మార్పును తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, క్లైమేట్ మార్పుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో వారికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ శిక్షణ పొందిన వారు తమ నేర్చుకున్న విషయాలను గ్రామ స్థాయిలో అమలు చేయాలని ఆమె ప్రోత్సహించారు. డాక్టర్ నారాయణ స్వామి ప్రోగ్రామ్ ఆఫీసర్, ఈ కార్యక్రమాన్ని విజయవం తంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు. శిక్షణా విధానం, మెటీరియల్స్ అధికంగా ప్రభావితం చేసినట్లు, పాల్గొన్న ఆరోగ్య కార్యకర్తలు గొప్ప ఉత్సాహంతో పాల్గొన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతపురం జిల్లా ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం ఉందని అన్నారు. స్వస్తి సంస్థలో క్లైమేట్ అండ్ హెల్త్ విభాగం లీడ్ నిమిషా హెరెరా నిమ్మగడ్డ, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్లైమేట్ మార్పులను ఎదుర్కోవడంలో ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యం అని, ఈ వర్క్‌షాప్ అనుభవాలను పంచుకోవడానికి గొప్ప వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. స్వస్తి డైరెక్టర్ ఉమాశంకర్ కె, ప్రభుత్వ సహాయంతో 80 మంది క్లైమేట్ కేర్ ఛాంపియన్స్ సిద్ధమయ్యారని వెల్లడించారు. తీవ్ర వేడి పరిస్థితుల్లో కమ్యూనిటీకి సేవలందించేందుకు ఈ శిక్షణ ఆరోగ్య కార్యకర్తలకు అత్యంత ఉపయోగకరంగా మారిందని తెలిపారు. గ్లోబల్ కన్సార్షియం సీనియర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డేనియల్ డి పైవా ఎం, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం గర్వంగా ఉందని, అకడమిక్ సిద్ధాంతాలను సమాజంలో విజయవంతంగా అమలు చేయడం ద్వారా నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలియజేశారు.

## అసంక్రమిత వ్యాధులు, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అసంక్రమిత వ్యాధులు , ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమము లో బాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పుట్టపర్తి పరిధి లోని పెదపల్లి నందు శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న ఆధ్వర్యములో జరుగు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమము నందు ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల జాగ్రత్తలు పాటించాలని, అశ్రద్ధ చేయరాదని, మంచి అలవాట్లు, ఆరోగ్య కరమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య కరమైన జీవనము సాగించవలెనని కోరుచు ఈ కార్యక్రమమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో అందించు సేవలు విలువలతో కూడిన అందుబాటులో ఉంటుందని తెలిపారు అంగనవాడి కేంద్రమునందు పిల్లలకు ఇచ్చు పౌష్టిక ఆహారము ఆరోగ్యము గురించి విచారించారు, ప్రాథమిక పాఠశాల నందు కూడా పిల్లలకు ఇచ్చు పౌష్టిక ఆహారము మరియు ఆరోగ్యము గురించి విచారించారు ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, రమణయ్య ఆరోగ్య కార్యకర్తలు శివ,రాధ, సుస్మిత, ఆశా కార్యకర్తలు పద్మావతి, వాణిబాయి 104 సిబ్బంది అరుణ్, మోహన్ పాల్గొన్నారు.



## చిత్రలేఖనంలో చిన్నారులకు బంగారు పతకాలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దేశ పురోభివృద్ధి సాధించడంలో విద్య తో పాటు కళలు కూడా ఎంతో అవసరమని , మనిషి సృజనాత్మక జీవితంకోసం కళలు, సాహిత్యం ఎంతో దోహదపడుతాయని కోటంక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయని మణిమాల అన్నారు. ఆట పాటలతో పాటు కళలు కూడా పిల్లలు అభ్యసించాలని, అప్పుడే పిల్లలు పరిపూర్ణమైన వ్యక్తులు కాగలరని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు అన్నారు. మర్తాడు గ్రామ ప్రాథమిక పాఠశాల లో జరిగిన చిత్రలేఖన పోటీలో గెలుపొందిన చిన్నారులకు అభినందన సభ లో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. ముంబాయి లోని మాష్టర్ ఆర్ట్ కాంపిటీషన్ వారు జనవరి నెలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పాఠశాల చిన్నారుల ఎంట్రీలు పంపడం జరిగింది. వారిలో ప్రతిభా వంతులకు పురస్కారాలు పోస్ట్ ద్వారా పంపారు. వీటిని బుధవారం రోజు పాఠశాలలో అందచేశారు. గెలుపొందిన చిన్నారులు:- బానుప్రకాష్, ఆయేషా, యామిని,హసీనా,సుదర్శన్, జాస్మిన్, రేణుకుమార్, యామిని,శిరీషా, వంశీకృష్ణ,హర్షద్,ఆసియా,మేఘనా,నీరజ్,భార్గవి,ముస్కాన్, ఉదయశ్రీ, నాగచైతన్య, జస్ కుమార్, లోకేశ్వరి, కాశీం బహుమతులు అందుకున్నారు. వీరిని ప్రోత్సాహించిన ఉపాధ్యాయుడు వెంకట రమణను అభినందించారు. వెంకట రమణ ను ,పతకాలు సాధించిన చిన్నారులను మండల ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. విద్యార్థి నేస్తం సభ్యులు పరిమళ, సుజాత, తేజరాణి, వంశీ, సునీల్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, వసుంధర, ఆదినరసమ్మ, కమిటీ ఛైర్మన్ రాము, వైస్ ఛైర్మన్ ప్యారీ, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు , మా పాఠశాలపొరుగున ఉన్న పాఠశాల ల ఉపాధ్యాయులు రామకృష్ణ, లక్ష్మీ నరసు, సురేష్, షెంషేర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## దైవజనుడి మృతికి జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ నివాళి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రంలో దేవుని పరిచర్య చేస్తున్న దైవజనులు షాలేమ్ రాజు అతని గృహంలో ఈనెల 6న ప్రభువు నందు నిద్రించారు. సమాచారం తెలుసుకున్న జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పాస్టర్ జి ఆర్ ఆనంద్, పాస్టర్. మనషే, రూఫస్, పాస్టర్ శాంత వర్ధన్, పాస్టర్ జాషువా జహంగీర్, పాస్టర్ లాబాను సుధాకర్ మరియు గుత్తి పాస్టర్స్ అసోసియేషన్ నుండి బిషప్. వాసు అనిల్ కాంత్ , జిల్లా వైఎస్ఆర్ సి పి క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు పాస్టర్. వై. పి. బాబు, పాస్టర్ అబ్రహం, పాస్టర్ యాకోబు, పాస్టర్ సాల్మను లు షాలెం రాజు భౌతిక గాయాన్ని సందర్శించి ప్రార్ధించిరి.భూస్థాపిత కార్యక్రమము నిమిత్తము అసోసియేషన్ తరపున రూపాయలు రూ. 10,000 అందజేశారు.

## పారిశుధ్య పనులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తలమర్ల వాండ్ల పంచాయతీ ఉప్పార్లపల్లి



యందు మురుగు నీరు నిలువ ఉండి అపరిశుభ్రంగా ఉండటంతో దోమల బెడద. దుర్వాసన వెదజల్లుతున్నదని సమ స్యను సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పం దిస్తూ సమస్య గల ప్రాంతా న్ని సందర్శించి పంచాయతీ కార్యదర్శి విజయ్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు నిర్వహించి సమస్యను పరిష్కరించారు. సమస్యను పరిష్కరించిన సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడుకు సంబంధిత అధికారులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీని ఇచ్చారు.







## పాత, కొత్త కలయికతో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ల నియామకం

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్సీపీ నూతన మండల కన్వీనర్లను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం రాత్రి వెల్లడించింది. ఇందులో రాయదుర్గం పట్టణ కన్వీనర్ గా మేకల శ్రీనివాసులు యాదవ్, రాయదుర్గం మండల కన్వీనర్ గా రాయంపల్లి రామాంజినేయులు యాదవ్, డి. హీరేహాళ్ మండల కన్వీనర్ గా పి.రవీంద్ర నాథ్ రెడ్డి, కణేకల్లు కన్వీనర్ గా పి.బ్రహ్మానందరెడ్డి కొత్తవారు కాగా, పాతవారైన గుమ్మగట్ట కన్వీనర్ గొల్లపల్లి కాంతారెడ్డిని, బొమ్మనహాల్ కన్వీనర్ రామాంజినేయులును కొనసాగిస్తూ పార్టీ అధిష్టానం ప్రకటించినట్లు తెలిసింది. అయితే పాత , కొత్త కలయిక మేళవింపుతో ప్రకటించిన కన్వీనర్ల నియామకం పై సొంత పార్టీ నాయకులే.పెదవి విరుస్తున్నారు. నియామకం లో రెండు సామాజిక వర్గాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని పార్టీలోని నాయకులే ఎద్దేవా చేస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గానికి మూడు పోస్టులు, యాదవ సామాజిక వర్గానికి రెండు పోస్టులు ఇచ్చారని, బోయ సామాజిక వర్గానికి ఒక పోస్టు ఇచ్చారని అన్ని కులాలలకు సమన్యా యం ఎక్కడుందని? పట్టణ ప్రజలతో పాటు, ఆయా మండలాల ప్రజలు కూడా ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దీన్ని సమన్యాయం అంటారా? అంటూ ప్రశ్నిస్తున్నారు. పాత, కొత్తల మేళవింపుతో నియామకమైన పట్టణ, మండల కన్వీనర్లు పార్టీని ఏ మాత్రం విజయపథంలోకి తీసుకెళతారో వేచి చూడాలి మరి.



# పంతాలు వీడి అభివృద్ధి చేయండి

**- కూటమి నాయకులకు సిపిఐ సూచన**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఎన్నో ఆశలు, ఆశయాలతో ప్రజలు కూటమికి అధికారం అందివ్వగా, ప్రజల బాగుగోలు మరచి మండల కూటమి నాయకులు పంతాలకు పోయి అభివృ ద్ధికి, సంక్షేమానికి ఆటంకాలు కల్పించడం దారుణమని, వందలాది రైతు కుటుంబాలకు జీవనోపాధి కల్పించే చెరువులకు సాగునీరు విడుదల చేయడానికి కూటమి నాయకులు రాజకీయం చేయడం దారుణమని, సిగ్గు చేటని సిపిఐ నాయ కులు శుక్రవారం మండల పరిధిలోని యోగివేమన రిజర్వాయర్ సందర్శన అనంతరం పేర్కొ న్నారు. గత ఖరీఫ్ సీజన్లో పంట చేతి కందక నీటి సౌకర్యం కలిగిన రైతాంగం, బావులు, చెరువుల కింద సాగు చేపట్టడం జరిగిందని నీరు చాలినంత లేకపోవడంతో యోగ వేమన రిజర్వాయర్ జలాశయం లో ఉన్న నీటిని విడుదల చేసి తమను ఆదుకోవాలని రైతులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకోవడం జరిగిందన్నారు. వీరి అభ్యర్ధన మేరకు గురువారం తెలుగు దేశం పార్టీ నాయకులు జలాశయం లోని 72 క్యూసెక్కుల నీటిని రిజర్వాయర్ కింద గల చెరువులకు ప్రయత్నించడం జరిగిందన్నారు. వీరి ప్రయ త్నాన్ని అడ్డుకొన డానికి బిజెపి నాయకులు ప్రోటోకాల్ పేరిట అధికారులపై ఒత్తిడి తేవడం జరిగిందన్నారు. కూటమి నాయకుల మధ్య నేలకొన్న అంతరాల కారణంగా ఉద్యోగులు తమ విధులు నిర్వహించ లేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. లబ్ధిదా రులు, నిరుపేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అండగా వాడికోసం ఎదురు చూస్తున్నారన్నారు. నేటికైనా కూటమి నాయకులు తమ స్వార్థాలను వీడి ప్రజా సంక్షేమం



అభివృద్ధి కోసం పాటుపడాలని లేనిపక్షంలో ప్రజా సంక్షేమం కోసం సిపిఏ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రభుత్వం అందజేసే పథకాలు అర్హులం దరికీ చేరవేసేలా కూటమి నాయకులు ప్రయత్నించాల్సి ఉండగా వారే అడ్డుకోవడం దారుణం అన్నారు.. కరువు మండలంగా ముది గుబ్బను ప్రకటించిన నేటికీ రైతులకు ఎటువంటి ఉపస మనము లభించలేద న్నారు. పెట్టుబడి సాయం అందలేద న్నారు. కష్టాలలో ఉన్న ప్రజలను రైతులను అన్ని వర్గాలను ఆదుకొనడానికి కూటమి నాయకులు కృషి చేయాల్సి ఉండగా వారి స్వార్థాల కోసం ప్రజలను ఇబ్బందులు పెట్టడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వ హించగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కాటమయ్య, బత్తలపల్లి, వెంకటేష్, కదిరెప్ప తిప్పయ్య, రామకృష్ణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## డ్రైవర్ల కోసం ఉచిత మెగా వైద్య శిబిరం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆస్పత్రి వారి సౌజన్యంతో కుటాగుల్ల లోని ఆర్టీవో కార్యాలయం వద్ద డ్రైవర్లకు , వాహన యజమానుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ, సత్యసాయి జిల్లా డిటి ఓ కరుణసాగర్ రెడ్డి హాజరై హాజరయ్యారు. ఆర్డీవో మాట్లాడుతూ డ్రైవర్లు ప్రజలు రహదారి సూచనలను తప్పనిసరిగా పాటించాలని అప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చు అన్నారు. డ్రైవర్లు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో 150 మందికి పైగా డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది. కార్యక్రమంలో ఎండి శ్రీనివాస్, కిమ్స్ వైద్యులు సందీప్ మధు రెడ్ క్రాస్ సొసైటీ జిబి విశ్వనాథ్, జె శ్రీనివాసులు, కదిరి ఆర్టీవో ప్రసాద్, ఏ ఎం వి ఐ రాజేష్ ,సిఐ నిరంజన్ రెడ్డి, శంకర్, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూడిక తీయక..మురుగు పారక..

పరిగి మేజర్ న్యూస్:ఈ చిత్రంలోని డ్రైనేజీలో చెత్తాచెదారంతో నిండి ఉన్న ప్రాంతం పరిగి మండలం పైడేటి గ్రామం బస్టాండ్ వెంబడి గల మురుగు కాలువలో దుర్వాసన వెదజల్లుతుంది వీధిలో సీసీ రోడ్డు పక్కనే ఉన్న కాలువలో ఎక్కడ చూసినా మురుగునీటి నిల్వలే దానికి తోడు ఆ డ్రైనేజ్ పైనే చికెన్ షాపులు వాటిలో వ్యర్థాలు కూడా కాలువలోనే ప్రవహించడంతో పూడిక తీయక దోమల వ్యాప్తితో ఆ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని దేవాలయం దగ్గర ఉన్న గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పారిశుధ్య సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.





## మేయర్ వసీంను కలసిన కమిషనర్ బాలస్వామి

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగర మేయర్ మహమ్మద్ వసీం ను కమిషనర్ బాలాస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు.నగర పాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన బాలాస్వామి శుక్రవారం మేయర్ మహమ్మద్ వసీంను కలసి పూల మొక్కను అందించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగర అభిరుద్ధికి కృషి చేయాలని, తమ పాలకవర్గం సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే దగ్గుపాటికి ఆహ్వానం

- మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర దేవాలయం నుంచి ఎమ్మెల్యేకు ఆహ్వానం
- బ్రహ్మోత్సవాలకు సంబంధించిన క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే
- మహాశివుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్ష



అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో జరగనున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను ఆహ్వానించారు. ఆలయ ఈఓ రమేష్, ప్రధాన అర్చకుడు, భక్తులు నరేంద్ర చౌదరి, దాడి శ్రీనివాస్ చౌదరిలతో పాటు పలువురు భక్తులు ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. అర్బన్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిసి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన క్యాలండర్ ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఏ రోజు ఏ ఉత్సవం ఉంటుందని ఎమ్మెల్యే తెలుసుకున్నారు. 19వ తేది నుంచి మార్చి ఒకటవ తేది వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఉంటాయని వారు వివరించారు. మహాశివరాత్రి నుంచి శ్రీ శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వామివారి ఉత్సవాలకు తనకు ఆహ్వానం రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. నగర ప్రజలపై శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరాముని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి నాయకులు దాడి మల్లికార్జున, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించొద్దు..

- సివిల్ మ్యాటర్ లోకి తల దురుస్తున్న త్రీ టౌన్ పోలీసులు...- జిల్లా కలెక్టర్.. జిల్లా ఎస్పీ మాకు రక్షణ కల్పించాలి...
- జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు ఆంజనేయులు, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జొల్లు ఓబుల రాజు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం లెక్చరర్స్ కాలనీ లో ప్రభుత్వ భూమికి హైకోర్టు సాటస్కో ఇంటీరియర్ ఆర్డర్ ఉన్నప్పటికీ రాజకీయ నాయకుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రోద్బలంతో అనంతపురం మూడవ పట్టణ పోలీసులు సివిల్ మేటర్ లో కలగజేసుకొని పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు ఆంజనేయులు, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జొల్లు ఓబుల రాజు అన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి పేదలను ఇబ్బంది పెట్టకుండా హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి నడుచుకోవాల్సింది పోయి.. వారే న్యాయ స్థానం ఉత్తర్వులను బేఖాతరు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో కూడా మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ సివిల్ విషయంలో తల దూర్చి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారు. తిరిగి మరల అదేవిధంగా వ్యవహరిస్తున్నారని, జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ స్పందించి తక్షణమే పేదలకు రక్షణ కల్పించాలని కోరారు. పోలీసులు రెవెన్యూ అధికారులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాల న్నారు. ప్రజల క్షేమం కోరే విధంగా పనిచేయాలని.. లేనిపక్షంలో



ఆందోళనలో తీవ్రతను చేస్తామన్నారు. పోలీసులు సివిల్ మ్యాటర్ లోకి తల దూర్చి భయాందోళనలకు గురి చేస్తే బలవన్మరణాల కైనా సిద్ధమని గట్టు రామాంజనేయులు, జొల్లు ఓబుల రాజు, జై భీమ్ రావ్ భారత్ పార్టీ నగర అధ్యక్షురాలు రమాదేవి, గౌసియా మారెక్క వెంకటమ్మ రమణమ్మ మున్నూరు అమ్మ రాధిక ఈశ్వరయ్య వెంకటేష్ వీరేంద్ర తదితరులు హెచ్చరించారు.

# విజయవంతంగా ముగిసిన అనంతపురం జిల్లా పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2024

- ముఖ్య అతిథులుగా అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి , జిల్లా ఎస్పీ పి.జగదీష్ ...
- విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు అందచేసి, అభినందించిన డిఐజి, ఎస్పీలు
- అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని...ఇదే స్ఫూర్తిని విధులు, దైనందిన జీవితంలో కొనసాగించాలని సూచన
- టగ్ ఆఫ్ వార్ విన్నర్స్ జిల్లా ఎస్పీ జట్టు... రన్నర్స్ అదనపు ఎస్పీ జట్టు
- పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన జిల్లా ఏ.ఆర్ పోలీస్ జట్టు
- వ్యక్తిగత విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన ఏ.ఆర్ కానిస్టేబుల్ జయచంద్ర (ఏ.ఆర్ ), హెడ్ కానిస్టేబుల్ సరోజలు

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి మాట్లాడుతూ జిల్లా పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024 పండుగ వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగడం ముదావహం. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి రోజు చురుకుగా విధులు నిర్వర్తించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయి. క్రీడాస్ఫూర్తి వెల్లివిరిసేలా క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం అభినందనీయం. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి క్రీడలు,వ్యాయామం ఒక భాగంగా ఉండాలని,ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ శారీరక ధృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఎదో ఒక వ్యాయామం గానీ, క్రీడను గానీ అలవాటుగా చేసుకోవాలని డిఐజి సూచించారు. ప్రధానంగా ఆరోగ్యం దృష్టి పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర డిజిపి ఉత్తర్వులు మేరకు ప్రతీ సంవత్సరం జిల్లా పోలీసు సిబ్బంది, అధికారులకు జిల్లా పోలీస్ స్పోర్ట్స్ %ు% గేమ్స్ మీట్ నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. గత డిశంబర్ చివరి వారంలో ఈస్పోర్ట్స్ %ు% గేమ్స్ మీట్ కార్యక్రమం 2 రోజుల పాటు జరిపిన విషయం తెలిసిందే. కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులకు ఈవెంట్స్ ఉండటం, ఇతర ముఖ్య విధులు ఉండటం వల్ల వాయిదా పడింది. దీంతోనే ముగింపు కార్యక్రమాన్ని ఈరోజు చేపట్టాము. జిల్లా పోలీస్ స్పోర్ట్స్ %ు% గేమ్స్ మీట్ లో అన్ని టీంలు బాగా పాల్గొని ప్రతిభ కనపరచడం సంతోషించదగ్గ పరిణామం. జిల్లా పోలీసు క్రీడల్లో కనపరిచిన స్ఫూర్తిని ముమ్ముందు విధుల్లో కొనసాగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. క్రీడలు మానసికంగా, శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తాయి. నిత్యం విధుల్లో బ్యుజీగా ఉన్న పోలీసు సిబ్బంది, అధికారులకు ఈ క్రీడలు పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ మీట్ జరిగిన మూడు రోజులు ఎలాంటి భేషజాలకు లోనుకాకుండా చిన్న పెద్ద స్థాయి మరచి క్రీడల్లో పాల్గొనడం స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించినట్లే అవుతుంది. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధత కనపరిచారు. దీనివల్ల...ఒక పని కోసం అందరూ కలిసి సమిష్టిగా శ్రమించే తత్వం అలవడుతుంది. దైనందిన పోలీసు విధుల్లో టీం వర్క్ ను కనపరిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు. సిబ్బంది మధ్య సమన్వయం పెరిగి విధుల్లో సత్ఫలితాలు సాధించవచ్చు. పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరు క్రమశిక్షణ, దేహదారుఢ్యం కలిగి ఉండటం చాలా ముఖ్యం. పోలీస్ శాఖలో చేరిన తొలినాళ్లలో నేర్చుకున్న శిక్షణ మర్చిపోకుండా ఉండేలా ఈ కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయి. జిల్లా పోలీసు శాఖలోని అన్ని విభాగాల సిబ్బంది స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తిని రేంజ్ , రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోని పోలీస్ క్రీడల్లో రాణించి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలి... అనంతరం...స్పోర్ట్స్ , గేమ్స్ మీట్ లో విజేతలుగా నిలిచిన జట్లకు డి.పి.ఓ సిబ్బంది, అవుట్ సోర్సింగ్, క్లాస్ ఫోర్ ఉద్యోగుల విభాగాల్లో పాల్గొని విజేతలు గా నిలిచిన వారికి డిఐజి, ఎస్పీలు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు అందచేసి ప్రత్యేకంగా అభినందించారు.

తొలి రెండ్రోజుల్లో జరిగిన గేమ్స్ , స్పోర్ట్స్ : కబడ్డీ, వాలీబాల్, పుట్ బాల్, బాస్కెట్ బాల్, షాట్ ఫుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, 100 మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెం, హైజంప్, లాంగ్ జంప్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్, టగ్ అఫ్ వార్ మొదలగు క్రీడలలో ప్రతిభ కనబరచిన వారిని ప్రత్యేకంగా అభినందించారు.రాష్ట్ర డి.జి.పి గారి ఆదేశాల మేరకు ఈ పోటీలను నిర్వహించారు.

ముగింపు రోజున జరిగిన గేమ్స్ , స్పోర్ట్స్ : టగ్ ఆఫ్ వార్, 100 మీటర్ల పరుగు, 4-4 , 5 కి.మీ పరుగు, వాలీ బాల్ ( అదనపు ఎస్పీ, డీఎస్పీలకు) ఈ స్పోర్ట్స్ మీట్ ను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు మరియు పోలీసు సిబ్బందికి డిఐజి, ఎస్పీలు మెమెంటోలను అందజేసి అభినందించారు. ముగింపు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు

ఈ ముగింపు కార్యక్రమంలో డిఐజి, ఎస్పీలతో పాటు తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, అదనపు ఎస్పీలు డి.వి రమణమూర్తి, ఇలియాజ్ బాషా, డీఎస్పీలు శ్రీనివాసరావు, వెంకటేష్, రవిబాబు, శ్రీనివాస్, మహబూబ్ బాషా, ట్రైనీ డీఎస్పీ అస్రాఫ్ అలీ, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, సి.ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ , శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, సరోజ, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, ఏ.ఆర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.